DD9 వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, జనవరి 22, 2026

## పాఠశాలల్లో 'ఉద్దీపకం' వర్క్ బుక్ అమలుపై అసహనం

- వర్క్ బుక్ నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
- మణుగూరు మండలంలో ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ విస్తృత పర్యటన

5 లో





## సరూర్‌నగర్ చెరువును పునరుద్ధరిస్తాం

- వరద నియంత్రణకు ఉపయోగపడేలా మారుస్తాం
- పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామన్న హైడ్రా కమిషనర్

4 లో



# మండెమెలిగే మేడారం వెలిగే!





- అత్యంత వైభవంగా గద్దెల శుద్ధి పండుగ – అంబరాన్ని అంటిన సంబరం
- మేడారం సమ్మక్క–సారలమ్మ మహాజాతరకు ముందస్తు ఏర్పాట్లు ప్రారంభం
- మేడారం అంతా పండుగ వాతావరణం
- లక్షలాది భక్తులతో కోలాహలంగా మారిన జాతర ప్రాంతం
- పోలీసుల కట్టుదిట్టమైన బందోబస్తు
- గద్దెల అభివృద్ధి పనులు అద్భుతమంటున్న భక్తులు
- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అభివృద్ధి పనులు
- పూజారుల సంఘం అద్యక్షుడు జగ్గారావు అద్వర్యంలొ పూజలు

### మహా జాతర రెండో ఘట్టం ప్రారంభం

2 లో

ప్రసిద్ధ మేడారం సమ్మక్క–సారలమ్మ మహాజాతరకు ముందస్తు ఏర్పాట్లలో భాగంగా నిర్వహించిన మండెమెలిగే పండుగ మేడారాన్ని పండుగ కళతో నింపింది. బుధవారం ఉదయం అత్యంత భక్తిశ్రద్ధలతో సమ్మక్క–సారలమ్మ గద్దెల శుద్ధి కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. సమ్మక్క గుడి, గద్దెలను ముందుగా మంచినీటితో శుద్ధి చేసి, అడవిలో నుంచి తెచ్చిన పుట్టమట్టిని ఎర్రమట్టితో కలిపి గద్దెల మొదటి భాగాన్ని అలికారు. మహిళలు పసుపు–కుంకుమతో రంగురంగుల ముగ్గులు వేసి గద్దెలను అలంకరించారు. కంకవనం తెచ్చి గద్దెపై ప్రతిష్టించారు. రెండో ఘట్టంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామస్తుల ఆరోగ్యం, శాంతి, శుభసమృద్ధి కోసం పూజారులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

మంగపేట.ఏటూర్ నాగారం , (డీడీ9 వార్త)




## మంథని చరిత్రను రూపుమాపే ప్రయత్నం చేస్తున్న ఐటీ శాఖ మంత్రి

- చరిత్రను కాపాడాలంటూ మేధావులకు లేఖలు రాస్తున్నా
- నిలదీయకపోతే మంథని మూలాలను మట్టిలో కలిపేస్తడు
- రూపురేఖలుమార్చి తండ్రి పేరు పెట్టాలని కుట్ర చేస్తుండు
- అన్యాయాలను అక్రమాలను నిలదీయకపోతే చరిత్ర క్షమించదు
- తమ హాయాంలో ఇబ్బందుల్లేకుండా అభివృద్ధి చేశాం
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

7 లో




## ములుగు కొత్త మునిసిపాలిటీలో కొలువుదీరేది ఎవరో ?

10 లో

- కాంగ్రెస్ పార్టీకి ప్రతిష్ఠాత్మకం
- కాంగ్రెస్ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా వంగ సుమలత ?
- టిఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా సకినాల భవాని ?
- ములుగు మున్సిపాలిటీ పై మంత్రి సీతక్క ఫోకస్

కొత్తగా ఏర్పడ్డ ములుగు మున్సిపాలిటీపై కొలువుదీరేది ఎవరో అని చర్చ కొనసాగుతుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉండడం వల్ల ములుగులో మంత్రి సీతక్క ములుగు మున్సిపల్ చైర్మన్ ఎలాగైనా కైవసం చేసుకోవాలనే యోచనలో ఉన్నట్లుగా తెలుస్తుంది. ఇక్కడ బీసీ ఓటర్లు ఎక్కువ శాతం ఉండడం.. అందులో మహిళల శాతం ఉంది.. దీంతో ములుగు మున్సిపాలిటీ చైర్మన్ బీసీ మహిళకు కేటాయించారు. కాంగ్రెస్ నుండి బీసీ సెల్ ములుగు జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్ భార్య వంగ సుమలతను బరిలో దించేందుకు రంగం సిద్ధమైనట్లుగా తెలుస్తుంది. టిఆర్ఎస్ నుండి మాజీ జెడ్పిటిసి సకినాల భవాని పేరు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా ఖరారు అయినట్లుగా ప్రచారం అవుతుంది.

డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :





వంగ సుమలత - రవి యాదవ్

# మండెమెలిగే మేడారం వెలిగే!



- అత్యంత వైభవంగా గద్దెల శుద్ధి పండుగ – అంబరాన్ని అంటిన సంబరం
- మేడారం సమ్మక్క–సారలమ్మ మహాజాతరకు ముందస్తు ఏర్పాట్లు ప్రారంభం
- మేడారం అంతా పండుగ వాతావరణం
- లక్షలాది భక్తులతో కోలాహలంగా మారిన జాతర ప్రాంతం
- పోలీసుల కట్టుదిట్టమైన బందోబస్తు
- గద్దెల అభివృద్ధి పనులు అద్భుతమంటున్న భక్తులు
- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి పనులు
- పూజారుల సంఘం అద్యక్షుడు జగ్గారావు అద్వర్యంలో పూజలు

## మహా జాతర రెండో ఘట్టం ప్రారంభం





ప్రసిద్ధ మేడారం సమ్మక్క–సారలమ్మ మహాజాతరకు ముందస్తు ఏర్పాట్లలో భాగంగా నిర్వహించిన మండెమెలిగే పండుగ మేడారాన్ని పండుగ కళతో నింపింది. బుధవారం ఉదయం అత్యంత భక్తిశ్రద్ధలతో సమ్మక్క–సారలమ్మ గద్దెల శుద్ధి కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. సమ్మక్క గుడి, గద్దెలను ముందుగా మంచినీటితో శుద్ధి చేసి, అడవిలో నుంచి తెచ్చిన పుట్టమట్టిని ఎర్రమట్టితో కలిపి గద్దెల మొదటి భాగాన్ని అలికారు. మహిళలు పసుపు–కుంకుమతో రంగురంగుల ముగ్గులు వేసి గద్దెలను అలంకరించారు. కంకవనం తెచ్చి గద్దెపై ప్రతిష్టించారు. రెండో ఘట్టంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామస్తుల ఆరోగ్యం, శాంతి, శుభసమృద్ధి కోసం పూజారులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

మంగపేట.ఏటూర్ నాగారం , (డీడీ9 వార్త)





### ఊరి పొలిమేరల్లో ద్వజస్తంభాల ప్రతిష్ట

మేడారంలోని ఊరి పొలిమేరల్లో ద్వజస్తంభాల ప్రతిష్ట ఘనంగా జరిగింది. బూరకచెట్టుకు పసుపు, కుంకుమతో పూజలు చేసి, సారె, ఆరబోసి, మామిడి తోరణాలతో అలంకరించారు. కోడిపుల్ల, సొరకాయతో ఆనతి కట్టారు.ఈ కార్యక్రమంలో పూజారులు జగ్గారావు, మునేందర్ స్వామి, వసంతరావు, బోజారావు, జనార్ధన్, రాణారమేష్, అలాగే సర్పంచ్ సుశీల-వెంకన్న, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. పూజారులంతా ఈ రోజు ఉపవాసం ఉండగా, ఈ ఘట్టాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు.

### అంబరాన్ని అంటిన మండెమెలిగే సంబరం

మండెమెలిగే పండుగ సందర్భంగా మేడారం అంబరాన్ని అంటిన సంబరాలతో మార్మోగింది. మహాజాతర రెండో ఘట్టం ప్రారంభమవడం విశేషం. జాతర సమీపిస్తున్న నేపథ్యంలో పూజారులంతా పూజాకార్యక్రమాల ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. అవసరమైన సామగ్రి సమకూర్చుకోవడంలో బిజీగా ఉన్నారు. ఈ పండుగకు మేడారం చుట్టుపక్కల గ్రామాలైన కన్నెపల్లి, ఊరట్టం, బయ్యక్కపేట తదితర ప్రాంతాల నుంచి గిరిజనులు, బంధువులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఊరంతా పండుగ వాతావరణం నెలకొంది.

### భక్తులతో కిటకిటలాడిన మేడారం

మేడారం ప్రాంతమంతా లక్షలాది భక్తులతో కోలాహలంగా మారింది. గద్దెల నుంచి ఊరిలోని గుడి వరకు భక్తుల రద్దీ కనిపించింది. మండెమెలిగే పండుగను పురస్కరించుకుని పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు. గతంతో పోలిస్తే ఈసారి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గద్దెల అభివృద్ధి పనులు చేపట్టడం విశేషం.




కోట్లాది రూపాయల వ్యయంతో, ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఫైనల్ ప్రాజెక్ట్ తరహాలో చేపట్టిన పనులను చూసి భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. "అద్భుతంగా ఉన్నాయి" అంటూ లక్షలాది మంది భక్తులు ప్రశంసలు కురిపిస్తున్నారు.





# శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ అమ్మవారి 15వ వార్షిక మహోత్సవ ఆహ్వానం

**అశ్వరావుపేట:( డిడి9 వార్త)**



అశ్వరావు పేటమండలం,నారాయణపురం గ్రామం లో కొలువైన శ్రీ కట్ట మైసమ్మ తల్లి జాతర మహోత్సవాలకు గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు ఈరోజు ఆలయం పరిధిలో కూర్చొని ఆ యొక్క ఆలయ సంబంధించిన విషయాలు చర్చించి, మద్ది ఆంజనేయ స్వామి వారి ఆస్థాన సిద్ధాంతి. శ్రీ వేదాంత వెంకటచార్యులు వారు ఈ 15 సంవత్సరాల నుండి ఈ యొక్క ఆలయానికి సంబంధించిన శుభ పత్రికలు వారి ద్వారా నిర్ణయించడం జరుగుతుంది వారి నిర్ణయం ప్రకారం ఫిబ్రవరి 4 బుధవారం నుండి 8 ఆదివారం వరకు అమ్మవారి తిరణాలు జరుగుతాయని ఈ యొక్క కార్యక్రమాలను

.04/02/2026బుధవారం ఉదయం 6:15 నిమిషాలకు గ్రామతోరణం ఏడు గంటలకు విఘ్నేశ్వర పూజ పుణ్యవహార్చనము కలిసస్థాపన విశేష పూజలు సాయంత్రం 6:30 నుంచి విష్ణు సహస్ర నామ శృతి పారాయణం నీరాజనం మంత్రపుష్పములు

05/02/2026గురువారం ఉదయం ఏడు గంటల 30 నిమిషాలకు నిత్య పూజ అష్టోత్తర కలశ ఆరాధనము కలశ గ్రామోత్సవము అనంతరం అభిషేక నిరాజ మంత్రపుష్పములు సాయంత్రం 6 నుండి కొలుపులు ఎనిమిది గంటలకు విశేష పూజ నిరాజనం మంత్రపుష్పములు 06/02/2026 శుక్రవారం ఉదయం 8 గంటల నుండి నిత్య పూజలు నీరాజనం మంత్రపుష్పములు సామూహికంగా కుంకుమతో అమ్మవారికి పూజలు సాయంత్రం 6 గంటల నుండి కొలుపులు 8 గంటలకు విశేష పూజ నిరాశ మంత్రపుష్పమూలు 07/02/2026 స్థిర వారం ఉదయం 8:15 నిమిషాలకు నిత్య పూజలు సామూహిక విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం నిరాజనం మంత్రపుష్పములు సాయంత్రం 6:30 నుండి కొలుపులు 8 గంటలను విశేష పూజా నిరాజనం మంత్రపుష్పములు 08/02/2026 ఆదివారం ఉదయం 8 గంటల నుండి విశేష పూజలు నైవేద్యాలు ఉదయం తొమ్మిది గంటల 15 నిమిషాల నుండి మంగళ వాయిద్యాలతో గ్రామ ఉత్సవము ప్రతిరోజు రాత్రి 9:30 నిమిషాల నుండి సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆలయ కమిటీ నిర్ణయించడం అయినది ఈ కార్యక్రమానికి అశ్వరావు పేట మండలం, దమ్మపేట మండలం, వేలేరుపాడు మండలం, కుక్కునూరు మండలం , జీనుగుమిల్లి మండలాల ప్రజలు వేల సంఖ్యలో పాల్గొంటారని ఈ కార్యక్రమాన్ని పోలీసు వారు తగు భద్రతతో ఈ అమ్మవారి మహా జాతరను జరుపుతారని శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ తల్లిఆలయ కమిటీ నిర్ణయం తీసుకున్నది



# బోటి తండా సర్పంచ్ మృతి

- **నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్.**

**డిడి9 వార్త జనవరి21 ఖమ్మం బ్యూరో(కారేపల్లి):**

నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన బోటి తండా సర్పంచ్ భూక్యా తులసి రామ్ అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైరా మాజీ శాసన సభ్యులు లావుడియా రాములు నాయక్ వారి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళర్పించారు. మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ మాలోత్ శకుంతల, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, చిమలపాడు మాజీ సర్పంచ్ మాలోత్ కిషోర్, బోటితండా మాజీ సర్పంచ్ మౌనిక, పాటిమీద గుంపు మాజీ సర్పంచ్ శంకర్,మాజీ ఎంపిటిసి ధనరాజ్, నాయకులు భూక్య రాంకిషోర్, గుగులోత్ హారు, రవీందర్,చందర్,మత్రు,రాజా స్థానిక నాయకులు తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**భద్రాచలం, జనవరి 21 (డిడి 9 వార్త)**



ఆపదలో ఉన్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సి యం ఆర్ ఫ్) కొండంత అండగా నిలుస్తుందని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. బుధవారం భద్రాచలం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వివిధ ఆరోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న బాధితులు క్యాంపు కార్యాలయం ద్వారా దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వం నుంచి మంజూరైన ఈ ఆర్థిక సాయం బాధితుల కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. తమకు ఆర్థిక సాయం అందేలా కృషి చేసిన ఎమ్మెల్యేకు లబ్ధిదారులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువజన విభాగం నాయకులు మరియు బాధితుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు ఐడి కార్డుల పంపిణీ

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 6వ తరగతి విద్యార్థులకు కొంపెల్లి రమణారెడ్డి హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్ట్ ఫౌండర్ కొంపెల్లి ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యంలో ఐడి కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈవో ప్రభాకర్ తన చేతుల మీదుగా విద్యార్థులకు ఐడి కార్డులను అందించారు. ఈ సందర్భంగా ఎంఈవో ప్రభాకర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ఐడి కార్డుల పంపిణీ వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో క్రమశిక్షణను పెంపొందించడంతో పాటు వారి భద్రతకు కూడా ఎంతో దోహదపడతాయని, పాఠశాల పరిధిలోనే కాకుండా బయటనూ విద్యార్థుల గుర్తింపుకు ఐడి కార్డులు ఉపయోగపడతాయని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఇలాంటి సేవా కార్యక్రమాలు అందించడం అభినందనీయమని, ఈ ట్రస్ట్ సమాజహిత కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ముందుండటం సంతోషకరమన్నారు. అనంతరం ట్రస్ట్ ఫౌండర్ ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, సహాయ సహకారాలు అందించాలనే ఉద్దేశంతో ఈ ఐడి కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు, విద్యార్థులు క్రమశిక్షణతో చదువులో ముందుకెళ్లి తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులోనూ విద్యార్థుల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాధిక, ట్రస్ట్ సభ్యులు సాయితేజ రెడ్డి, ఏపిపి చైర్మన్ ఫరీన్ బేగం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాటాయిగూడెంలో వైభవంగా

# సమ్మక్క-సారలమ్మ-నాగులమ్మ జాతర

- **మొక్కులు చెల్లించుకున్న రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య**

**దుమ్ముగూడెం, జనవరి 21 (డిడి9 వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం కాటాయిగూడెం గ్రామంలో సమ్మక్క-సారలమ్మ-నాగులమ్మ జాతర అత్యంత భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా జరిగింది. బుధవారం జరిగిన ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

జాతర ప్రాంగణానికి చేరుకున్న చైర్మన్ పొదెం వీరయ్యకు గ్రామస్తులు, భక్తులు ఘన స్వాగతం పలికారు. గిరిజన సంప్రదాయం ప్రకారం డప్పు వాయిద్యాలు, కోలాటాలు, గిరిజన నృత్యాలతో ఆయనను ఆహ్వానించారు. అనంతరం ఆయన అమ్మవార్లను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. జాతర నిర్వహణ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన ఆయన, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

**సంస్కృతికి ప్రతీకలు గిరిజన జాతరలు: పొదెం వీరయ్య**

ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ.. "గిరిజన దేవతల జాతరలు మన తెలంగాణ సంస్కృతికి, ఆచార వ్యవహారాలకు నిలువుటద్దాలు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ దేవతలను ప్రార్థించాను. గిరిజన సంప్రదాయాలను, వారి కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. సామాజిక ఐక్యతను చాటడంలో ఇలాంటి జాతరలు కీలక పాత్ర పోషిస్తాయి" అని పేర్కొన్నారు. గిరిజన సంస్కృతి సంరక్షణకు ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.



**భక్తులతో పోటెత్తిన జాతర**

కాటాయిగూడెంతో పాటు పరిసర గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో జాతర ప్రాంగణం జన సంద్రంగా మారింది. గిరిజన కళాకారుల నృత్యాలు, డప్పు చప్పుళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సరూర్‌నగర్ చెరువును పునరుద్ధరిస్తాం

- వరద నియంత్రణకు ఉపయోగపడేలా మారుస్తాం
- పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామన్న హైడ్రా కమిసనర్



**హైదరాబాద్, జనవరి 21 (డిడి9 వార్త):** సరూర్‌నగర్ చెరువును పూర్తి స్థాయిలో పునరుద్ధరించేందుకు హైడ్రా చర్యలు తీసుకుంటుందని కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. ప్రభుత్వ అనుమతులతో త్వరలోనే పనులు చేపడతామని చెప్పారు. 140 ఎకరాలకు పైగా ఉన్న చెరువు పరిధిలో చాలా వరకు నివాసాలు వచ్చేశాయి. ఇప్పుడు వాటి జోలికి వెళ్లడం లేదని స్పష్టం చేశారు. ఇంగా 90 ఎకరాలకు పైగా మిగిలి ఉన్న చెరువునే అభివృద్ధి చేస్తామని చెప్పారు. నగరంలో పెద్ద చెరువులను కూడా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు సూచించారు. అందులో సరూర్‌నగర్ చెరువు కూడా ఉందన్నారు. ఈ క్రమంలోనే బుధవారం హైడ్రా కమిషనర్ సరూర్‌నగర్ చెరువును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ చెరువుకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి నివేదించి.. మార్చిలోగా పనులు చేపడతామన్నారు. ఏడాదిలో పనులు పూర్తి చేస్తామని హైడ్రా కమిషనర్ తెలిపారు.

**పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తాం..**

చెరువుల అభివృద్ధి అంటే పై మెరుగులు దిద్దడం కాదని ఇప్పటికే హైడ్రా పునరుద్ధరించిన బతుకమ్మకుంట, బమ్‌రుకున్ ఉద్ దౌలా, కూకట్‌పల్లి నల్లచెరువులను పరిశీలిస్తే అందరికీ ర్థమౌతుందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్పారు. ఆ దిశగానే సరూర్‌నగర్ చెరువును తీర్చిదిద్దుతామని చెప్పారు. చెరువులో 10 నుంచి 15 అడుగుల మేర పూడికను తొలగించి లోతు పెంచుతామన్నారు. పూడికను తొలగించడం ద్వారా నీటి నిలువ సామర్థ్యం పెంచడమే కాకుండా.. భూగర్భ జలాల పెరుగుదలకు మార్గం సుగమం అవుతుందన్నారు. చెరువు ఇన్‌లెట్లు, ఔట్‌లెట్లు సరిగా ఉండేలా చూస్తాం. మరీ ముఖ్యంగా వరదల నియంత్రణకు ఈ చెరువు ఉపయోగపడేలా తీర్చిదిద్దుతామన్నారు. మురుగు నీరు చెరువులో కలవకుండా వాటర్ బోర్డు సహకారంతో జాగ్రత్తలు తీసుకుంటూనే.. ఎస్‌టీపీల సామర్థ్యాన్నిపెంచుతామన్నారు.

**పర్యావరణ హితంగా..**

చెరువు పరిసరాల్లో పెద్దమొత్తంలో ఔషధగుణాలున్న మొక్కలు నాటడం, ఇప్పటికే ఉన్న ఇందిరా ప్రియదర్శని పార్కుతో పాటు మరి కొన్ని ప్రాంతాల్లో పార్కులను అభివృద్ధి చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్పారు. చెరువు చుట్టూ బండ్ తో పాటు వాకింగ్ ట్రాక్‌లు, చిన్నారులు ఆడుకునేందుకు వీలుగా క్రీడా పార్కులు, అన్ని వయసుల వారూ వ్యాయామం చేసేందుకు అనువైన ఓపెన్ జిమ్‌లు అందుబాటులోకి వస్తాయన్నారు. చెరువులోకి మంచి నీరు చేరడం వల్ల దుర్గంధ పరిస్థితులు పోయి చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం సమకూరుతుందన్నారు. హైడ్రా కమిషనర్ సరూర్‌నగర్ చెరువును సందర్శించడం పట్ల లింగోజిగూడ, గడ్డి అన్నారం కార్పొరేటర్లు దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, ప్రేమ్ మహేశ్వర రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. హైడ్రా చేపడితే చెరువు సర్వాంగ సుందరంగా మారుతుందని పేర్కొన్నారు. హైడ్రా కమిషనర్‌ను శాలువలతో సత్కరించారు. హైడ్రా అదనపు సంచాలకులు వర్ల పాపయ్య, ఏసీపీ తిరుమల్ తదితర అధికారులు కమిషనర్ పర్యటనలో ఉన్నారు.





# కటోరా హౌజ్ పునరుద్ధరణకు పూర్తి సహకారం

- క్షేత్ర స్థాయిలో పరిశీలించిన హైడ్రా కమిషనర్

**హైదరాబాద్, జనవరి 21(డిడి9 వార్త):** గోల్కొండ కోట ప్రాంగణంలో చారిత్రక కటోరా హౌజ్ పరిరక్షణకు హైడ్రా పూర్తి సహకారం అందిస్తుందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. 450 ఏళ్ల చరిత్ర ఉన్న ఈ నీటి వనరును కాపాడేందుకు నిర్మాణ్ ఎన్‌జీవో ముందుకు రావడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. కేంద్ర ఆర్కియాలజీ శాఖ సంరక్షణలో ఉన్న ఈ చెరువును హైడ్రా కమిషనర్ బుధవారం సందర్శించారు. కటోరా హౌజ్‌కు పూర్వవైభవం తెచ్చేందుకు సహకరించాలని కోరిన నేపథ్యంలో హైడ్రా కమిషనర్ పరిశీలించారు. ఈ నీటి వనరును కాపాడేందుకు తీసుకుంటున్న చర్యలను హైడ్రా కమిషనర్‌కు నిర్మాణ్ ఎన్‌జీవో తరఫున పనులు పర్యవేక్షిస్తున్న కల్పనా రమేష్, ఆర్కియాలజీ విభాగం అధికారులు తెలిపారు. నీటి ట్యాంక్‌లో చెత్త వేయడానికి వీలు లేకుండా ఎత్తయిన ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు.. చుట్టూ పాత్‌వే అభివృద్ధి చేయాలని భావిస్తున్నామన్నారు. ఈ చారిత్రక నీటి వనరులోంచే వేసిన మురుగునీటి పైపు లైనుకు ప్రత్యామ్నాయం చూపేందుకు సహకరించాలని హైడ్రా కమిషనర్‌ను కోరారు. ఇక్కడ అభివృద్ధి పనులకు అడుగడుగునా ఆటంకాలు ఏర్పడుతున్నాయని.. హైడ్రా సహకారం ఉంటే కటోరా హౌజ్‌కు పూర్వ వైభవం తీసుకురావడం సాధ్యమౌతుందన్నారు. చారిత్రక చెరువులను కాపాడడంలో హైడ్రాకు ఉన్న అనుభవం కటోరాహౌజ్ అభివృద్ధికి దోహదపడాలని అభ్యర్థించారు. జలాశయం పునరుద్ధరణకు హైడ్రా పూర్తిస్థాయిలో సహకరిస్తుందని.. అలాగే ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామని కమిషనర్ తెలిపారు. చారిత్రక జలవనరుల సంరక్షణ అత్యంత అవసరమని కమిషనర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. దీని అభివృద్ధికి సంబంధించి చేపట్టిన కార్యక్రమాలను నివేదించాలని నిర్మాణ్ ఎన్‌జీవో, ఆర్కియాలజీ విభాగం అధికారులను కమిషనర్ కోరారు.

# లద్నాపూర్ ఆర్ అండ్ ఆర్ సైట్ సమస్యలపై కలెక్టర్ దృష్టి


- ఎస్టిమేషన్ లు తయారు చేయాలని ఆదేశాలు
- సర్పంచ్ లతో సమావేశం



**మంథని, జనవరి 21 (డిడి 9 వార్త)** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని లద్నాపూర్ పాత ఆర్ అండ్ ఆర్( లక్ష్మీనగర్ ప్లాట్స్) ప్లాట్లలో సమస్యలపై బుధవారం బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష నిర్వహించారు. సర్పంచ్ లు పల్లె ప్రతిమపి వీరావు(రత్నాపూర్), వనం రాంచందర్ రావు(లద్నాపూర్), పెయ్యల సంధ్యసురేష్(అక్కేపల్లి) సర్పంచ్ లతో పాటు అన్ని శాఖల అధికారులతో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా ఈ ప్లాట్లలో సమస్యలపై సర్పంచ్ లు విన్నవించారు. రోడ్లు, డ్రైనేజీలు లేవని, విద్యుత్ సమస్యలు, త్రాగునీటి సమస్యలు తీవ్రంగా ఉందని సర్పంచులు తెలియచేసారు. దీనితో కలెక్టర్ కోయ శ్రీహర్ష ఎస్టిమేషన్స్ తయారు చేయాలనీ పంచాయితీరాజ్, విద్యుత్, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. అక్కేపల్లి ఆర్ అండ్ ఆర్ సమస్యలపై విన్నవించగా గురువారం ఫీల్డ్ విజిట్ కి వస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మంథని ఆర్డీఓ కాసబోయిన సురేష్, ఆర్జీ3 జీఎం సుంకర మధుసూదన్, తహసీల్దార్ పార్నంది సుమన్, ఎంపిడిఓ బద్రి శైలజరాణి, ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాస్, డిఈ దాసరి రాజ్ కుమార్, ఏఈ మర్రి శృతి, ఎంపివో ఇట్టబోయిన మౌనిక, పిఆర్ ఈఈ శంకరయ్య, డిఈ అప్పల నాయుడు, ఏఈ వరలక్ష్మి, విద్యుత్ డిఈ వెగ్గలం ప్రభాకర్, ఏడీఈ వంగల వెంకట నారాయణ, ఏఈ కోరండ్ల మహేందర్ రెడ్డి, ఎస్టేట్ ఆఫీసర్ కనవేన ఐలయ్య, జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ చందుపట్ల మణిదీప్ రెడ్డి, సెక్రటరీలు గంగుల సంతోష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ మణుగూరు రైలుకు కారేపల్లిలో హాల్టింగ్ పునరుద్ధర

**డిడి9 వార్త జనవరి31 ఖమ్మం బ్యూరో (కారేపల్లి):** సికింద్రాబాద్ మణుగూరు సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ (12745) రైలుకు నేటినుండి కారేపల్లి రైల్వే స్టేషన్ లో నిలుపుదలను పునరుద్ధరిస్తూ రైల్వే అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మణుగూరు నుండి సికింద్రాబాద్ కు వెళ్లేటప్పుడు ఈ రైలుకు కారేపల్లి రైల్వే స్టేషన్ లో హాల్టింగ్ ఉండగా తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుండి మణుగూరు వచ్చేటప్పుడు కారేపల్లి స్టేషన్ లో హాల్టింగ్ లేదు. ఈ సమస్యతో పాటు కరోనా సమయంలో రద్దు అయిన మిగతా రైళ్ళను పునరుద్ధరించాలని, భద్రాచలం రోడ్డు తిరుపతి మధ్య కొత్త రైలును నడపాలని కోరుతూ సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి ఇటీవల కారేపల్లి పర్యటనకు వచ్చిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎంపీ ఈ విషయాలను రైల్వే జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఇందులో భాగంగా సికింద్రాబాద్ మణుగూరు సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ కు కారేపల్లి స్టేషన్లో హాల్టింగ్ కల్పిస్తూ రైల్వే అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సమస్య పరిష్కారానికి కృషిచేసిన ఎంపీ రఘురాం రెడ్డి కి సామాజిక కార్యకర్త సురేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.


दक्षिण मध्य रेलवे దక్షిణ మధ్య రైల్వే South Central Railway
प्रेस विज्ञप्ति పత్రికా ప్రకటన Press Release

PR No.818 Dt: 20th January, 2026

**Restoration of Experimental Stoppage at Karepalli Station for Secunderabad - Manuguru Express**

Railways has restored stoppage at Karepalli Railway station on experimental basis until further advice for Train No. 12745 Secunderabad – Manuguru Express **with effect from 21st January, 2026** as detailed below:

**The arrival / departure timings at Karepalli for Train No. 12745 Secunderabad – Manuguru Express:**

| Train No. 12745 Secunderabad – Manuguru Express | | Station |
|---|---|---|
| Arr | Dep | |
| 03.29 | 03.30 | Karepalli |

A.Sridhar
Chief Public Relations Officer
South Central Railway





# పాఠశాలల్లో 'ఉద్దీపకం' వర్క్ బుక్ అమలుపై అసహనం

- **వర్క్ బుక్ నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**
- **విద్యార్థులతో స్వయంగా పాఠాలు రాయించిన ఐటీడీఏ పీఓ**
- **చక్కగా రాయలేకపోయిన విద్యార్థులు.. ఉపాధ్యాయులపై ఆగ్రహం**
- **అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశం**
- **మణుగూరు మండలంలో ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ విస్తృత పర్యటన**

**మణుగూరు, జనవరి 21 (డిడి9 వార్త)**

గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగు పరిచేందుకు ప్రవేశపెట్టిన 'ఉద్దీపకం' వర్క్ బుక్ నిర్వహణలో ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ హెచ్చరించారు. బుధవారం ఆయన మణుగూరు మండలంలోని పలు విద్యా సంస్థలు, అభివృద్ధి పనులను విస్తృతంగా పర్యవేక్షించారు.

**టీచర్‌గా మారిన పీఓ.. విద్యార్థుల తడబాటు**

బుగ్గ గ్రామంలోని జీపీఎస్ పాఠశాలను సందర్శించిన పీఓ, కాసేపు ఉపాధ్యాయునిగా మారి విద్యార్థుల స్థాయిని పరీక్షించారు. వర్క్ బుక్‌లోని తెలుగు, ఇంగ్లీష్, గణితం అంశాలను బోర్డుపై రాయాలని విద్యార్థులను కోరారు. అయితే, విద్యార్థులు సరిగా రాయలేకపోవడంతో ఉపాధ్యాయులపై పీఓ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాథమిక స్థాయిలోనే విద్యా పునాది బలోపేతం కావాలని, ఇందుకోసం అవసరమైతే అదనపు పీరియడ్లు తీసుకుని వర్క్ బుక్ అంశాలను నేర్పించాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, గ్రామస్తులు కూడా ఉపాధ్యాయుల హాజరును గమనిస్తూ ఉండాలని సూచించారు.

**అభివృద్ధి పనుల వేగవంతానికి ఆదేశం**



అనంతరం గుట్టమల్లారంలోని యూఆర్జేసీ కళాశాలలో ₹2.70 లక్షలతో నిర్మించిన నూతన డార్మిటరీ గదులను, ₹20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఆయన పరిశీలించారు. ఈ భవనాలను త్వరలోనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే, మణుగూరు నుండి బుగ్గ గ్రామానికి ₹5 కోట్లతో చేపడుతున్న రోడ్డు, కల్వర్టు పనులను వర్షాకాలం లోపే పూర్తిచేయాలని ఇన్చార్జ్ ఈఈ మధుకర్‌ను ఆదేశించారు.

**అంగన్‌వాడీల్లో పోషకాహారంపై ఆరా**

అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన రాహుల్, చిన్నారులకు అందుతున్న పోషకాహారంపై ఆరా తీశారు. రక్తహీనతతో బాధపడుతున్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. ప్రతిరోజూ పౌష్టికాహారం తప్పనిసరిగా అందించాలని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఐటీడీఏ డీఈ మధుకర్, ఏఈ ఏవీఎన్ ప్రసాద్, యూఆర్జేసీ ప్రిన్సిపాల్ రాణి, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# యుద్ధోన్మాదంతో పెట్రేగి పోతున్న ట్రంప్

- **పాలకుల విధానాలపై ప్రజా చైతన్యం చేయాలి**
- **రాటుదేలిన పోరాట యోధుడు రేమల బిక్షం**
- **సీపీఎం నేత పీ. సోమయ్య**

**డిడి9 వార్త జనవరి21, ఖమ్మం బ్యూరో(-కారేపల్లి):**




యుద్ధోన్మాదం టారీఫ్ పెంచటం వంటి చర్యలతో ప్రపంచం పై అమెరికా అధ్యక్షులు ట్రంపు పెట్రేగి పోతున్నాడని సీపీఎం రాష్ట్ర నాయకులు పీ. సోమయ్య విమర్శించారు. కారేపల్లి మండలం తవిసిబోడు లో కూలి, పోడు పోరాట యోధుడు సిపిఎం సీనియర్ నాయకులు రేమల బిక్షం సంస్మరణ సభ సిపిఎం మండల కార్యదర్శి కే నరేంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పీ.సోమయ్య మాట్లాడుతూ ప్రపంచంలోని సహజ వనరులపై కన్నేసిన అమెరికా, వనరులున్న దేశాలను తన గుప్పెట్లో ఉంచుకోవటానికి బెదిరింపు చర్యలకు పాల్పడుతుందని అని అన్నారు. భారతదేశం నుంచి వచ్చే వస్తువు లపై టారిఫ్ పెంచుతూ ఇతర దేశాల నుండి దిగుమతులపై ఆంక్షలు పెడుతున్న అమెరికా దూకుడు చర్యలపై ప్రధాని మోడీ మౌనం వహించటం విచారకరమన్నారు. దేశంలో కుల, మత ప్రాంత విభజనతో ప్రజలను విభజిస్తూ పాలిస్తున్నారని విమర్శించారు. దేశ సంపదను అదాని అంబానీలకు కట్టబెడుతున్న నేటి పరిస్థితులలో కమ్యూనిస్టులు ఎర్ర జెండా బలపడాల్సిన సమయంలో రేమల బిక్షం వంటి కామ్రేడ్ని కోల్పోవడం ప్రజా ఉద్యమానికి తీరని లోటు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు కనీస మద్దతు ధర చట్టం లేకపోవడం, ఉపాధి హామీ పథకాన్ని వెన్ను విరిచే విధంగా పేర్లు మార్చి గ్రామీణ పేదలకు ఉపాధి అవకాశాలు లేకుండా చేయడం, వందల సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ బిల్లులుగా తెచ్చి పేదల హక్కులను హరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడటమే రేమల్ల బిక్షమయ్యకు ఇచ్చే నిజమైన నివాళిని అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ, భూక్య వీరభద్రం , జిల్లా కమిటీ సభ్యులు కొండ బోయిన నాగేశ్వరరావు, డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, తూము సుధాకర్, బాదావత్ శ్రీను, నాయకులు మన్నెం బ్రహ్మయ్య, రేగళ్ల మంగయ్య, ఎనమనగండ్ల రవిబాబు, అజ్మీర శోభన్ బాబు, రేమల బాబు, రేమల వీరస్వామి, రేమల్లె జైపాల్, కొర్సా కోటి, నునవత్ వెంకన్న, ఎస్ కే చిన్న సైదులు, దొంత సర్వ లాలయ్య, గ్రామ సర్పంచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతర దర్శనం దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యం

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**



శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు వస్తున్న దివ్యాంగ భక్తులకు దర్శనం కోసం ప్రత్యేక క్యూ లైన్ కల్పిస్తూ దివ్యాంగులకు దర్శనం కోసం వీల్ చైర్ ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చెయ్యగలరని రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీ రాజ్ మంత్రివర్యులు సీతక్క మేడం కి జిల్లా కలెక్టర్ సార్ కి దివ్యాంగుల సంక్షేమ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు దివ్యాంగుల తరపున పెద్ద బోయిన శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

## యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుని నియామకం

**చిట్యాల జనవరి 21**
**( డిడి 9 వార్త )**



చిట్యాల మండల కేంద్రంలో బుధవారం నాడు చిట్యాల యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కట్కూరి కుమార్, ఉపాధ్యక్షునిగా సాయి నితిన్ లను ఎన్నుకున్నట్టు. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కడి శివ చరణ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లం కొండ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమరయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్,చిట్యాల మాజీ ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్, నాయకులు ఎల్లగొండ చిరంజీవి, సరిగమల సదయ్య, కట్ల మహేష్,గుండ దినేష్, జంగ శ్రీధర్,మాటూరి లవన్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.




## మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం

**చిట్యాల జనవరి 21**
**(డి డి 9 వార్త )**

చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నాడు పేరెంట్స్,టీచర్స్ సమావేశం నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ శ్రీదేవి అన్నారు. బుధవారం నాడు ఆమె విలేకరుల తో మాట్లాడుతూ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశానుసారం మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని చిట్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి ప్రభుత్వ ఉద్యోగం పొందిన పూర్వ విద్యార్థులను సత్కరిస్తామని తెలిపారు. అదేవిధంగా బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు కల్పించిన వసతుల గురించి విద్యా వ్యవస్థలో వచ్చిన మార్పుల గురించి వివరించనున్నట్లు తెలిపారు. వచ్చే నెలలో ప్రారంభం కానున్న వార్షిక పరీక్షల గురించి మీటింగ్లో చర్చించనున్నామన్నారు.



## ఇంకుడు గుంతల పనులు ప్రారంభం చేసిన సర్పంచ్ మామిడి శెట్టి సుగుణ

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

వెంకటాపూర్ మండల కేంద్రంలో గ్రామాభివృద్ధి దిశగా చేపట్టిన ఇంకుడు గుంతల పనులను గ్రామ సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ శుభారంభం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వర్షపు నీటిని భూగర్భ జలాల్లోకి మళ్లించడం ద్వారా నీటి నిల్వలు పెరుగుతాయని, భవిష్యత్‌లో తాగునీటి సమస్యలు తగ్గుతాయని తెలిపారు. గ్రామంలో పారిశుధ్యం మెరుగుపరచడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ఇంకుడు గుంతలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు, వార్డు సభ్యులు నల్ల కోటి, బానోత్ సునీల్ అన్న బోయిన శ్రావణ్ కను కుంట్లబిక్షపతి సీనియర్ నాయకులు పిట్ట విజయబాబు, జాకీర్, చేరాలు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ఖతార్ లో ఘనంగా సంప్రదాయ వేడుకలు

- **ఆంధ్ర కళా వేదికలో ఉట్టి పడిన తెలుగుదనం**
- **మంథని వాస్తవ్యుల ప్రతిభ**

**మంథని, జనవరి 21 (డిడి 9 వార్త);**

సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన భారతదేశంలో సంప్రదాయ పండుగలు ఘనంగా నిర్వహిస్తుండటం సహజం. కానీ మన తెలుగువారు ఖతార్ దేశంలో తెలుగు పండుగలు ఘనంగా నిర్వహిస్తుండడం మన దేశ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పడుతుంది. ముఖ్యంగా ఆంధ్ర కళావేదిక నిర్వహించిన సంక్రాంతి కి వస్తున్నాము అనే సాంస్కృతిక మహోత్సవ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మంథని వాస్తవ్యుడు రామడుగు వేణు మాట్లాడుతూ తెలుగు రాష్ట్ర కీర్తిని ప్రపంచ దేశాలకు సందేశం ఇచ్చే విధంగా నిర్వహించడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు నటులు రాంకీ, నటి భూదేవి చేసిన నృత్యం జానపద గీతాలు పల్లె వాతావరణం తలపించాయి. యాంకర్ స్వప్న చౌదరి అద్భుతమైన యాంకరింగ్ చేయడం విశేషం. కార్యక్రమం జరుగుతున్నంతసేపు ఆ ప్రాంతమంతా నిశ్శబ్దంలోకి వెళ్లడం చెప్పుకోదగ్గ విషయం. అలాగే కృష్ణ చైతన్య, మాళవిక యుగళగీతాలు, డ్యాన్స్ మాస్టర్లు సత్యం తేజస్విని, నటుడు పృథ్వి కుమార్తె శ్రీలు చేసిన నృత్యం ప్రేక్షకులను ఎంతో ఆకట్టుకుంది. 80 మందికి పైగా కళాకారులతో నృత్య నాటిక నిర్వహించారు. అలాగే 40 మంది కళాకారులతో శ్రీకృష్ణ లీల ప్రదర్శన వేలాది దీపాల వెలుగుల మధ్య కనువిందు చేసింది. ఏకేవి కమిటీ సభ్యులందరూ సంప్రదాయ ధోతీలు శాలువాలు ధరించడం మహిళలు పచ్చని చీరలతో ఆకర్షనీయంగా కనిపించారు. ఈ కార్యక్రమంలో ఖతార్‌లోని మన దేశ రాయబారి విపుల్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ పిడి జనార్ధన్, అధ్యక్షులు రమణయ్య ప్రసంగించారు.

## భారత గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించాలి: కలెక్టర్

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 21:**

గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత అధికారులతో కలిసి ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.భారత గణతంత్ర దినోత్సవం నిర్వహణ సందర్భంగా జిల్లాలో అన్ని విభాగాలు సమన్వయంతో కలిసి పనిచేయాలని, ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు అందుతున్న వివరాలపై జిల్లా సమగ్ర నివేదిక ప్రసంగం రూపంలో రూపొందించాలని,వేడుకలకు



హాజరయ్యే స్వాతంత్ర సమరయోధులు ,అతిధులు, ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖుల విద్యార్థిని, విద్యార్థులు, అధికారులు సిబ్బంది అందరికీ ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ అరేంజ్మెంట్స్, సౌండ్ సిస్టం, షామియానాలు, త్రాగునీరు స్నాక్స్ అందించాలని, వేడుకలు జరిగే ప్రాంతంలో పోలీస్ సిబ్బంది భద్రత, ఫైర్ విభాగం, రోడ్లు భవనాల శాఖ అధికారులు సంబంధిత సౌకర్యాలు కల్పించాలని సూచించారు. వివిధ శాఖలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అవార్డు కోసం ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. జిల్లాలోనీ అన్ని మున్సిపల్ పరిధిలలో గ్రామపంచాయతీ, వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ప్రోటోకాల్ ప్రకారం గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారినీ కృష్ణవేణి, డి.ఎస్.పి తిరుపతి రావు,అన్ని విభాగాల జిల్లా అధికారులు,కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు రాజేష్,పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న ఏ.ఎల్.పి సింగరేణి కార్మికుడిపై కనికరం చూపని మెడికల్ బోర్డు

**మంథని, జనవరి 21 (డిడి 9 వార్త):**

సింగరేణి ఆర్ జి 3 పరిధిలో నీ ఏ.ఎల్.పి సంస్థలో పనిచేస్తున్న రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన మట్టగట్టయ్య గత కొద్ది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఇటీవల ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకున్న ఆయనకు ప్రస్తుతం కుడి కన్ను కనిపించకపోవడంతో పాటు కిడ్నీ సంబంధిత వ్యాధులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ స్థితిలో శారీరకంగా పూర్తిగా పని చేసే పరిస్థితిలో లేకపోయినా సింగరేణి మెడికల్ బోర్డు కనికరం చూపలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత నెల రోజుల క్రితం మెడికల్ బోర్డు నిర్వహించినప్పటికీ, ఇన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నప్పటికీ మట్టగట్టయ్యను అన్‌ఫిట్‌గా ప్రకటించకుండా తిరిగి “ఫిట్ ఫర్ సేమ్ జాబ్” అంటూ ఆదేశాలు జారీ చేయడం దురదృష్టకరమని సహచర కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం తన పని తానే చేసుకోలేని స్థితిలో ఉండగా తిరిగి విధులకు హాజరు కావాలని చెప్పడం మానవీయతకు విరుద్ధమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై సింగరేణి జీఎం కార్యాలయానికి వెళ్లిన మట్టగట్టయ్యకు అక్కడి అధికారులు ఉద్యోగానికి తీసుకోలేమంటూ చేతులు దులుపుకోవడం మరింత ఆవేదన కలిగించే విషయంగా మారిందని సమాచారం. సంబంధిత అధికారులు స్పందించి మానవతా దృష్టితో న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.



## నాలుగు లేబర్ కోడుల రద్దుకై ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మె

**డిడి9వార్త / రామగుండం జనవరి 22:**

విజయవంతం చేయాలనీ సింగరేణి కార్మిక, సంఘాల ఐక్యవేదిక నేతల పిలుపు.

ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మె విజయవంతం కై నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గోదావరిఖని చౌరస్తాలో నిరసన సభ నిర్వహించడం జరిగింది. ఈ నిరసన ధర్నా కార్యక్రమానికి జి ఎల్ బి.కె.ఎస్ (ఐ ఎఫ్ టీ యు) రామగుండం రీజియన్ అధ్యక్షులు బి అశోక్ అధ్యక్షత జరిగిన ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐ ఎఫ్ టీ యు. రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, టీ ఎస్ యు ఎస్. రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య, హెచ్ ఎం ఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వెంకటేష్, ఎస్ జీ ఎల్ బి కే ఎస్. రాష్ట్ర అధ్యక్షులు జీ రాములు, టీ ఎన్ టీ యు సి.రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు, ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు కే విశ్వనాథ్ లు మాట్లాడుతూ ...కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడులను ఏప్రిల్ నుండి అమలు చేయబోతున్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఈ సమ్మెలో కార్మి




కుల, రైతులు భాగస్వాములు కావాలని కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. ఎన్డీఏ హయంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలు మార్చవద్దని కేంద్ర కార్మిక సంఘాలు ఎంత హితవు పలికిన పేడదోవన పెట్టారన్నారు. బీహార్ ఎన్నికల తర్వాత మరింత వేగం పెంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గంలో ఎంత వ్యతిరేకత వచ్చినప్పటికీ, తమ విధానాలు అమలు చేయడం బిజెపి లక్ష్యంగా పెట్టుకుందన్నారు. సంఘటిత, అసంఘీత కార్మికులు వీధుల్లోకి వచ్చి బలమైన ఉద్యమాలు నిర్మించాలన్నారు. లేదంటే బిజెపి ప్రభుత్వం మరింత కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందన్నారు.ఈ రాష్ట్రంలో సమ్మెను విఫలం చేసి ప్రయత్నం చేస్తుందని చెప్పారు. పోరాడి సాధించిన 8 గంటలను 10 గంటలు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఫిబ్రవరి 12 సమ్మెకు రాష్ట్రంలో ప్రధాన సంఘటిత రంగాలైన రవాణ రంగాలైన రైల్వే, బస్సు, ఆటోలను నిలుపుదల చేయలన్నారు. బ్యాంకు, ఇన్సూరెన్స్, అన్ని రంగాల కార్మికులు ముందుండి పోరాడితే తప్ప ఈ సమ్మె విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ నిరసన కార్యక్రమంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు నీరటి రాజన్న,ఈ నరేష్,సమ్ము రాజయ్య,మాతంగి రాయమల్లు, ఈదునూరి రామకృష్ణ, జైపాల్ సింగ్, జనార్ధన్, రత్న కుమార్, రాజనర్స్,ఐ రాజేశం, ఎం దుర్గయ్య,బేగ్, డి బుచ్చమ్మ, ప్రసాద్, శేఖర్, కిరణ్, క్రాంతి, రామ్ చందర్, విష్ణు, శ్రీకాంత్ వీరేందర్, రెడ్డి, భువనచంద్ర, నాగరాజు, రామస్వామి, కాంతయ్య, ఎం కొమరయ్య పులిపాక రమేష్, ఎడ్ల రవికుమార్, సదానందం మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# మంథని చరిత్రను రూపుమాపే ప్రయత్నం చేస్తున్న ఐటీ శాఖ మంత్రి...

- చరిత్రను కాపాడాలంటూ మేధావులకు లేఖలు రాస్తున్నా
- నిలదీయకపోతే మంథని మూలాలను మట్టిలో కలిపేస్తడు
- రూపురేఖలుమార్చి తండ్రి పేరు పెట్టాలని కుట్ర చేస్తుండు
- అన్యాయాలను అక్రమాలను నిలదీయకపోతే చరిత్ర క్షమించదు
- తమ హాయాంలో ఇబ్బందుల్లేకుండా అభివృద్ధి చేశాం
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




**మంథని, జనవరి 21(డిడి 9 వార్త);**

మన పూర్వీకులు పొందుపర్చిన మంథని పట్టణాన్ని ధ్వంసం చేసి చరిత్రను రూపుమాపేందుకు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు శ్రీకారం చుట్టారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పేర్కొన్నారు. బుధవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ తాత ముత్తాతల కాలం నుంచి మంథనికి ఒక చరిత్ర ఉందని ఆ రోజుల్లోనే ఏది ఎక్కడ ఉండాలో ఆలోచన చేసి పొందుపర్చిండ్లని తెలిపారు. మంథని పట్టణ పరిధి అబాదీ స్థలంలో ఉందని పరిధి దాటితేనే రెవెన్యూ స్థలం మొదలవుతుందన్నారు.ఆనాడు టౌన్ మున్సిపాలిటిగా ఉన్న సమయంలో చైర్మన్‌గా సువర్ణ చంటయ్య, ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేగా గులుకోట శ్రీరాములు ఉండేవారని, అలాంటి గ్రామాన్ని పూర్తిగా అస్తవ్యస్తం చేసే విధంగా మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ తన సొంత కుటుంబం పేరు కోసం ఆయన తండ్రి పేరు పెట్టుకోవడానికి వందల కోట్లను వృధా చేస్తూ మంథని చరిత్రను మట్టిలో కలుపే ప్రయత్నం ప్రారంభించారని అన్నారు. అయితే ఎమ్మెల్యే ప్రయత్నాలను, కుట్రలను అరికట్టాల్సిన బాధ్యత ఈ మట్టిలో పుట్టిన ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈనాడు మున్సిపాలిటీని తీసేసి పక్కకు కదుతాండ్లని, ప్రస్తుతం మున్సిపాలిటి కార్యాలయానికి వెళ్లకుండా అన్నీ ఆన్‌లైన్‌లోనే చేసుకుంటున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. చరిత్ర ఉన్న మున్సిపాలిటీని అక్కడి నుంచి తొలగించడం, సివిల్ ఆస్పత్రిని చెరువులో నిర్మించడం, జడ్జిల క్వాటర్లనుకూలగొట్టడం,ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌ను ఎక్కడో నిర్మించడంపై ఆయన అసహానం వ్యక్తం చేశారు. మంథనిలో ఉన్న మా చరిత్రను చెడిపేసి దుద్దిళ్ల కుటుంబ చరిత్రను రాసుకోవడానికి ఇవ్వాల చరిత్ర కల మంథనిని రూపుమాపుతున్నాడని ఆయన విమర్శించారు. ఈ విషయంలో పట్టణంలో ఉన్న మేధావులకు లెటర్లు రాస్తున్నట్లు ఆయన చెప్పారు. నూతనంగా రింగ్‌రోడ్ నిర్మాణం చేపట్టి దానికి శ్రీపాద రింగ్‌రోడ్ అనిపేరు పెట్టిండ్లని, దానితో ఎవరికి అవసరం ఉంటదో ఎవరికి ప్రయోజనం చేకూర్చుతుందో అర్థం చేసుకోవాలన్నారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సు ఉచితంతో వ్యాపారాలు క్షీణించి పోయి వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రమంలో ఈ రింగ్‌రోడ్‌తో ఇంకా ప్రమాదం ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. మంథని ప్రజలు, సీనియర్ సిటిజన్లు నోరు మెదక పోతే మంథని చరిత్రను మట్టిలోకలుపతారని, ఎంతసేపు తన తండ్రి పేరు పెట్టుకోవాలని ఆలోచన చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు తండ్రికి ఒక చరిత్ర లేదని, ఒక ఊరును పొందుపర్చలేదు... ట్యాంక్ కట్టలేదు ఆకలి తీర్చడానికి ఇండస్ట్రీ ప్యాక్టరీ కంపెనీ పెట్టలేదు అయినా వాళ్ల తండ్రి పేరు మాకు ఎందుకు ఆపాదించే ప్రయత్నం చేస్తున్నడో అర్థం కావడం లేదన్నారు. తాను మంథనిలో ఉన్న మేధావులు, సీనియర్ సిటిజన్‌లైన గంగాధర్ సార్, సీనియర్ న్యాయవాది సువర్ణ చంద్రశేఖర్, నాటి టౌన్ మున్సిపాలిటి చైర్మన్ మాదాటి ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొండపాక సత్య ప్రకాశ్ అద్వకేట్

ప్రభాకర్‌రెడ్డి, గంగాశంకర్, వార్డు మెంబర్‌గా పని చేసిన అట్టెం మల్లయ్య, తాటి బుచ్చయ్య, రిటైర్డ్ అధికారి కుక్కడపు రామయ్య, పత్రికారంగంలో సీనియర్ పాత్రికేయులు కొమురోజు మారుతి, సీనియర్ న్యాయవాది అవధానుల రమేష్‌బాబు, లైన్‌గడ్డలో ఉన్న రిటైర్డ్ ఉద్యోగి బాబాయ్, వార్డు మెంబర్‌గా పని చేసిన పినగాని రాజమల్లుకు స్వయంగా తమ నాయకులు కలిసి లేఖలు అందిస్తారని తెలిపారు.మంథని చరిత్ర గురించి దుద్దిళ్ల శ్రీధర్‌ను నిలదీయకపోతే మన మూలాలు తీసిపారేస్తూ వందల కోట్లు వృధా చేస్తూ స్థలాలను వృధా చేస్తాడన్నారు. తాజాగా ఆర్అండ్‌బీ, ఐబీ కార్యాలయాలు లేకుండా చేసిండన్నారు. ఆనాడు తమ హాయాంలో మంథని అభివృద్ధిలో ఎవరికి ఇబ్బంది పెట్టలేదని, రింగ్‌రోడ్డు నిర్మాణంలోఒక్క ఇల్లు పోకుండా నిర్మించామన్నారు. గ్రౌండ్‌ను తీర్చిదిద్దామని, ఇంటర్నేషనల్ స్థాయిలో చేయాలనే ఆలోచనతో ప్లాట్‌ఫాంలు తయారు చేశామన్నారు.బ్రెకుంటను తీసేసి స్టేడియం చేయాలని ఆనాడు ఇదే ఎమ్మెల్యే చూస్తే బ్రెకుంట కాదని అంబేద్కర్ నగర్ కుంట అని దానిని అభివృద్ధి చేసేందుకు బన్నెచెరువుకు లింక్ చేసి నీళ్లను తీసుకువచ్చినట్లు తెలిపారు. కూచిరాజ్‌పల్లి గొల్లగూడెం బోయిన్‌పేటను అభివృద్ధి చేయాలని చూశామన్నారు. ఇప్పుడు మంథని గ్రామ రూపురేఖలు లేకుండా పట్టణాన్ని ధ్వసం చేయాలని చూస్తున్నాడని, 80ఏండ్ల పైబడి ప్రజాజీవితంలో ఉద్యోగ రంగంలో పని చేసి అనుభవం ఉన్న వాళ్లు స్పందించాలన్నారు. మనం నోరు విప్పకపోతే మంథని పేరును దుద్దిళ్ల శ్రీపాద పేరు పెట్టే ప్రమాదం ఉందని, అన్యాయాలను అక్రమాలను నిలదీయకపోతే చరిత్ర క్షమించదని ఆయన ఈ సందర్బంగా స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ సర్కార్ ను బర్‌త్‌రఫ్ చేసేలా కార్యాచరణ చేపట్టాలే...

- మోసాన్ని కప్పి పుచ్చుకునేందుకే హరీష్‌రావుకు నోటీసులు
- దావోస్‌లో గురుశిష్యుల కుట్రలను యువత గమనిస్తోంది
- టీబీజికేఎస్..బీఆర్ఎస్ సంయుక్తంగా పోరాటం చేస్తం
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్






**మంథని, జనవరి 21(డిడి 9 వార్త);**


బీజేపీ ప్రభుత్వానికి చిత్తశుద్ది ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బర్‌త్‌రఫ్ చేసేలా కార్యాచరణ చేపట్టాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు సింగరేణి టెండర్లలో సైట్ విజిట్ నిబంధన పేరుతో కోట్ల రూపాయల బొగ్గు కుంభకోణానికి పాల్పడి సింగరేణిని కొల్లగొడుతున్న కాంగ్రెస్ నేతల అవినీతిని ఎండగడుతూ ఆర్జీ 3 జీఎం కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాలో టీబీజీకేస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి తో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆర్జీ 3 జీఎంకు వినతిపత్రం అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈనాడు ప్రభుత్వం టెండర్లు రద్దు చేసిందంటే అందులో మోసం ఉందని నిర్థారణ అయిందని, ఇక విచారణ అవసరంలేదన్నారు. టెండర్ల విషయంలో జరిగిన మోసాన్ని కప్పిపుచ్చుకునేందుకు మాజీమంత్రి హరీష్‌రావుకు నోటీసులు ఇచ్చి విచారణ పేరుతో మభ్య పెట్టే ప్రయత్నాలను, కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్‌ను యావత్ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అంటేనే తెలంగాణ రాష్ట్ర ప్రజల పార్టీ అని ప్రజల కోసమే పార్టీ ఉంటుందనే విషయాన్ని గుర్తించాలన్నారు. హరీష్‌రావుకు నోటీసులు ఇస్తే జంకిపోతారని అనుకుంటున్నారేమో కానీ బీఆర్ఎస్‌శ్రేణులు ఉవ్వెత్తున ఎగిసిపడి ఈ సింగరేణి సంస్థను కాపాడుకుంటున్నారు. తెలంగాణ ఆవిర్బావంలో సింగరేణిది సింహ బాగం ఉందని ప్రజల అర్థం చేసుకున్నారని, వేల కోట్లు సంపాదించుకున్న విషయం ప్రజలకు తెలుసునని ఇక దోపిడికి పాల్పడితే ఉపేక్షించమన్నారు. బీఆర్ఎస్ పార్టీ జెండాలు కూలుస్తం,... గద్దెలను కూల్చివేస్తం పార్టీశ్రేణులను ఇబ్బందులకు గురి చేస్తమంటూ రేవంత్‌రెడ్డి పిచ్చికూతలు కూస్తే ఎవరు భయపడరన్నారు. తెలంగాణ రాష్ట్రానికి పట్టిన చీడ చెదలు అయిన తెలుగుదేశం పార్టీని మళ్లీ తీసుకురావాలని దావోస్‌లో గురుశిష్యుల కార్యాచరణ కుట్రలను యువత గమనిస్తూనే ఉన్నారన్నారు. టీబీజీకేఎస్, బీఆర్ఎస్ సంయుక్తంగా పోరాటం చేసి సంస్థను కాపాడుకుంటామని, ఇప్పటికే సింగరేణి కార్మికులకు అనేక ఆశలు ఆరు గ్యారెంటీల పేరుతోమోసం చేశారన్నారు. సింగరేణి డబ్బులను దుబారా ఖర్చులకు వెచ్చిస్తే ఉపేక్షించేది లేదని, సైట్ విజిట్‌ద్వారా వేల కోట్లు కొల్లగొట్టాలనే కుట్రను వీడాలని ఆయన ఈ సందర్బంగా హితవు పలికారు.



# సమతోల్య ఆహారం వలన పాల దిగుబడి పెరుగుతుంది: సురేష్

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో (గార్ల)జనవరి 21:**

పాడి పశువులకు సమతౌల్య ఆహారం అందించడం వలన పాల దిగుబడి పెరుగుతుందని గార్ల మండలం పశువైద్యులు సురేష్ అన్నారు.బుద్దారం గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. కృత్రిమ గర్భధారణ చేయడం ద్వారా 90 శాతం ఆడ దూడలు పుట్టే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. కావున రైతులందరూ ఈ శిబిరాలను ఉపయోగించుకోవాలని కోరారు. సుమారు 140 పశువులకు చికిత్సలు అందించామన్నారు.




# సోషల్ టాలెంట్ టెస్ట్‌లో దర్యాపూర్ తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రభంజనం

**మంథని, జనవరి 21 (డిడి 9 వార్త):**

తెలంగాణ రాష్ట్ర సోషల్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో ముత్తారం మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌ను బుధవారం దర్యాపూర్ లోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమం ముత్తారం మండల విద్యాధికారి ఎన్. హరిప్రసాద్ సమక్షంలో జరిగింది. ముత్తారం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం మరియు తెలంగాణ ఆదర్శ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఈ ప్రతిభా పరీక్షలో పాల్గొన్నారు. ఈ పరీక్షలో దర్యాపూర్ తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన చిక్కుల మాధురి, తోట సాత్విక, నాంసాని హర్షిత్ విశేష ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. కార్యక్రమంలో తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కేసరి సంతోష్ కుమార్, సోషల్ టీచర్స్ ఫోరం ముత్తారం మండల అధ్యక్షుడు ఐ. అశోక్‌కుమార్, కార్యదర్శి బి. ఫిలిప్ ప్రసాద్, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు చైతన్య, స్వర్ణలత, తిరుపతి, హాజీరా, రాధ, మనోలత పాల్గొని విద్యార్థులను అభినందించారు.



# చిన్నారిని ఆశీర్వదించిన భద్రయ్య

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ఎమ్మార్పీఎస్ టిఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు గడ్డం భద్రయ్య హనుమకొండ పట్టణ కేంద్రంలో శారీ ఫంక్షన్ కు హాజరై చిన్నారి రక్షితను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గడ్డం భద్రయ్యతో పాటు ఆయన కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు

**భూపాలపల్లి జనవరి 21( డిడి 9 వార్త )**

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భక్త మార్కండేయ దేవాలయం లో బుధవారం నాడు పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్ ఆధ్వర్యంలో భక్త మార్కండేయ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న భక్త మార్కండేయ ఆలయం వద్ద తాత్కాలికంగా ఏర్పాటు చేసిన శివలింగానికి అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి కుల వంశోద్ధారకుడు, ధర్మ పరిరక్షకుడు అయిన భక్త మార్కండేయుని జయంతిని ఘనంగా జరుపుకోవడం గర్వకారణమన్నారు. చిన్న వయస్సులోనే శివ భక్తితో సత్య-ధర్మ మార్గంలో నడిచి మృత్యువును జయించిన మహానుభావుడిగా ఆయన ఆదర్శాలు నేటి యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. పద్మశాలి కులం ఐక్యంగా నిలిచి విద్య, ఉపాధి, సామాజిక సేవల రంగాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగవతం బిక్షపతి, గోనె భాస్కర్, శేరు కుమారస్వామి, గుండ వీరస్వామి, పేరాల వెంకటేశం, పాసికంటి శ్రీనివాస్, కుసుమ కృష్ణమోహన్, భీమనాధిని సత్యనారాయణ, తౌటం ప్రభాకర్, అంకం నర్సయ్య, మామిడాల రవీందర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# గుండెపోటుతో బీఆర్ఎస్ నాయకులు కృష్ణారెడ్డి మృతి

- **- నివాళులర్పించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**డిడి9 వార్త జనవరి21, ఖమ్మం బ్యూరో (కారేపల్లి);**

కారేపల్లి మండలం గాదెపాడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దాచేపల్లి కృష్ణారెడ్డి (60)బుధవారం మధ్యాహ్నం గుండెపోటుతో కన్నుమూశారు. ఉదయం నుండి చాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఇల్లెందు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు..మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు కుమారుడు ఉన్నారు. గ్రామ పెద్దగా వ్యవహరించే కృష్ణారెడ్డి అకాల మరణంతో గాదేపాడు పరిసర గ్రామాలలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతదేహాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు (డివి) లతో పాటు నాయకులు పీ.సోమయ్య, భూక్య వీరభద్రం, మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు, ఎండి ఇస్మాయిల్ సందర్శించి నివాళులర్పించారు.

# గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**భూపాలపల్లి జనవరి 21 ( డిడి 9 వార్త )**

గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. బుధవారం నాడు ఐడిఓసి కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ క్రీడా మైదానంలో జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు మైదానం పూర్తిగా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆహూతులు




సౌకర్యవంతంగా కూర్చునేందుకు షామియానాలు, కుర్చీలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు.

ప్రజలకు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించే విధంగా సింగరేణి, విద్యా, డిఆర్డీఓ, గృహ నిర్మాణ, సంక్షేమ, వ్యవసాయ, ఉద్యాన, వైద్య శాఖల అధికారులు స్టాళ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని విద్యా శాఖ అధికారిని ఆదేశించారు.

ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించే ప్రసంగ పాఠాన్ని సిద్ధం చేయాలని డిపిఆర్ఓను కలెక్టర్ ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ ఈ సందర్భంగా సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఏఎస్పి నరేష్ కుమార్, ఆర్డీఓ హరికృష్ణ, ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ రాజకీయాలకు కొత్త నిర్వచనం ఇచ్చిన నిశ్శబ్ద నాయకుడు – ఎండి అప్సర్ పాషా

- **- గెలుపుల వెనుక కాదు... గెలుపుల్ని సృష్టించిన నాయకుడు!**

**కన్నాయిగూడెం (డిడి 9వార్త):**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సాధారణంగా ముందుండి ప్రచారం చేసే నాయకులే గుర్తింపును సంపాదిస్తారు. కానీ ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో జరిగిన తాజా ఎన్నికలు ఈ రాజకీయ సూత్రాన్ని తలక్రిందులు చేశాయి. బహిరంగంగా ఎక్కడా కనిపించకుండా, ప్రచార హడావిడికి ఉంటూనే ఫలితాలను తనవైపుకు తిప్పుకున్న నాయకుడు -...అప్సర్ పాషా....

ఈ ఎన్నికల్లో గెలిచిన పలువురు సర్పంచుల వెనుక కనిపించని కానీ అత్యంత ప్రభావవంతమైన శక్తిగా అప్సర్ పాషా పేరు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో స్పష్టంగా వినిపిస్తోంది.

**అప్సర్ పాషా అంటే ప్రచారం కాదు – ప్రణాళిక*..**

ఎవరు పోటీ చేయాలి, ఎవరు వద్దు అనే నిర్ణయం నుంచి మొదలుకుని, ఏ గ్రామంలో ఏ సామాజిక వర్గం కీలకం, ఎవరి మాటకు ప్రజలు స్పందిస్తారు అనే అంశాలపై ముందుగానే స్పష్టమైన అంచనాలతో అప్సర్ పాషా వ్యూహం రూపొందిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

నమ్మకం, స్థానిక బలం, పని చేసే సామర్థ్యమే ఆయన ప్రాధాన్యం అని సమాచారం.

**విభేదాలే ఆయుధాలుగా మారిన తీరు**

గ్రామ రాజకీయాల్లో ఉన్న అంతర్గత విభేదాలను చీల్చి వేయకుండా, వాటినే తన వ్యూహానికి అనుకూలంగా మలచగలగడం అప్సర్ పాషా ప్రత్యేకతగా మారింది. కొన్నిచోట్ల రాజీ, మరికొన్ని చోట్ల స్పష్టమైన హెచ్చరికలు, ఇంకొన్ని చోట్ల నిశ్శబ్ద నిర్ణయాలు - అన్నీ కలిపి ఒక పక్కా రాజకీయ స్క్రిప్ట్‌లా అమలయ్యాయని స్థానిక నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

**ఓటింగ్ రోజునే తేలిన 'సైలెంట్ పవర్'**

బ్యానర్లు, సభలు లేకుండానే ఓటింగ్ రోజు నాటికి పరిస్థితిని పూర్తిగా తనవైపుకు తిప్పుకున్నారని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. యువతను చైతన్యపరచడం, ప్రతి ఓటు కీలకమనే భావనను గ్రామాల్లో నాటడం అప్సర్ పాషా శైలిలోని రాజకీయానికి నిదర్శనమని అంటున్నారు.







**ఇది రిహార్సలా? పెద్ద రాజకీయాలకు సంకేతమా?**

ఈ ఎన్నికలు అప్సర్ పాషా రాజకీయ ప్రయాణానికి ఒక రిహార్సలా అన్న చర్చ ఇప్పుడు బలంగా నడుస్తోంది. గ్రామ స్థాయిలో ఇంత ప్రభావం చూపిన నాయకుడు, రాబోయే రోజుల్లో మండల-జిల్లా రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తాడా? అన్న ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

**నిశ్శబ్దమే అప్సర్ పాషా బలం**

పేరు ప్రచారం కావాలని ఆయన ఎక్కడా ప్రయత్నించలేదు. కానీ ఫలితాలే ఆయనకు ప్రచారంగా మారాయి. గెలిచిన సర్పంచుల వెనుక ఉన్న అసలు పవర్ అప్సర్ పాషానే అన్న అభిప్రాయం ఇప్పుడు బహిరంగంగా వినిపిస్తోంది.

గ్రామ రాజకీయాల్లో గెలుపు అంటే హడావిడే కాదు - వ్యూహమే అని నిరూపించిన నాయకుడు ఎండి అప్సర్ పాషా.*

ఇది ఆరంభమేనా? లేక ఒక పెద్ద రాజకీయ అధ్యాయానికి తొలి పేజీనా? అన్నది రాబోయే రోజుల్లో తేలాల్సి ఉంది.

**సీతక్క అంటే అప్సర్ పాషాకు విడదీయలేని అభిమానం***

మంత్రి సీతక్క అంటే కాంగ్రెస్ నాయకుడు అప్సర్ పాషాకు ప్రత్యేకమైన, చెరిగిపోని అభిమానం ఉందని ఆయన అనుచరులు చెబుతున్నారు. గిరిజనుల హక్కుల పోరాటం నుంచి ప్రజా సమస్యల పరిష్కారం వరకు సీతక్క చూపుతున్న అంకితభావం, పోరాటశీలత అప్సర్ పాషాను ప్రభావితం చేశాయి. ప్రజల కోసం నిరంతరం పోరాడే సీతక్క నాయకత్వం తనకు స్ఫూర్తిగా నిలుస్తోందని అప్సర్ పాషా పలుమార్లు పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ఆమె చూపుతున్న దిశానిర్దేశం తన రాజకీయ ప్రయాణానికి మార్గదర్శకమని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు

**సీతక్క అడుగుజాడల్లో అప్సర్ పాషా...**

మంత్రి సీతక్క చూపుతున్న నాయకత్వ దిశను అనుసరిస్తూ కాంగ్రెస్ నాయకుడు అప్సర్ పాషా కూడా పార్టీ కార్యకలాపాల్లో నిబద్ధత చూపిస్తున్నాడు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో, పార్టీ ముందస్తు కార్యక్రమాల్లో తనకంటూ ప్రత్యేక పాత్రను నిర్మిస్తూ, సీతక్క అడుగుజాడలను అనుసరిస్తున్నట్టు వర్గాలు చెబుతున్నాయి.

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలతో కాంగ్రెస్ బలోపేతం దిశగా అప్సర్ పాషా ముందడుగు

పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేస్తూ, ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తూ, కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతున్నారు. పార్టీకి ప్రజల నుంచి మరింత మద్దతు లభించేలా సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు.

**అప్సర్ పాషాకు యువనేత సూర్య అంటే ప్రత్యేక అభిమానం**

కాంగ్రెస్ నాయకుడు అప్సర్ పాషాకు యువనేత సూర్య అంటే కూడా ఎంతో అభిమానం ఉందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. యువత సమస్యలపై సూర్య చూపుతున్న చొరవ, ప్రజల మధ్య ఉండే తీరును అప్సర్ పాషా అభినందిస్తున్నారని తెలుస్తోంది. రాజకీయాల్లో కొత్త ఆలోచనలు, సేవాభావంతో ముందుకు సాగుతున్న సూర్య భవిష్యత్తులో కీలక పాత్ర పోషిస్తారని అప్సర్ పాషా విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.








# సింగరేణి టెండర్ల దోపిడి పై సిబిఐ దర్యాప్తు చేయాలి

**డిడి9వార్త / రామగుండం జనవరి 22:**

- **టీబీజీకేస్ అధ్యక్షులు**
- **మిరియాల రాజిరెడ్డి మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ డిమాండ్.**

తెలంగాణ ప్రజలకు ఉపాధినిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి వెన్నముకగా నిలిచిన సింగరేణి సంస్థను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏ టీ ఎంగా మార్చివేసిందని అన్నారు. సాక్షాత్తు సీఎం, డిప్యూటీ సీఎం, మరో మంత్రి అనుయాయులకు నైనీ బ్లాకును కట్టబెట్టేందుకు చేసిన కుట్రలు బహిర్గతం అయ్యాయని, ఇందుకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పెట్టిన మీడియా సమావేశమే దానికి సాక్ష్యమని వెల్లడించారు. సైట్ విజిటింగ్ సర్టిఫికెట్ అనే కొత్త విధానానికి తెరలేపి ఒరిస్సా లోని నైనీ బ్లాక్ గనులను సింగరేణినీ దోచుకునే కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గతంలో డీజిల్ సింగరేణి బల్క్ గా సప్లై చేసేది,.ఇప్పుడు కాంట్రాక్టర్లకే కేటాయించడంతో మరింత దోపిడీ చేస్తున్నారు. గతంలో మైనస్ 20 టెండర్ కోట్ చేస్తే, కాంగ్రెస్ పెద్దలు ప్లస్ 10 కి పెంచి మరింత దోపిడి చేస్తున్నారని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఇప్పటీ వరకు టెండర్ల దోపిడి పై ఎందుకు స్పందించడం లేదు అన్నారు.కాంగ్రెస్ వచ్చిన రెండేండ్లలో సింగరేణి సంస్థను మొత్తంగా దోపిడి చేస్తున్నారు.కేసీఆర్ హయంలో సింగరేణి సంరక్షించబడిందని వెల్లడించారు. దోపిడితో సంబంధం ఉన్న ప్రతి అధికారిని, కాంగ్రెస్ పెద్దలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో టీబీజీకేఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె కొమురయ్య, అధికార ప్రతినిధి పర్లపల్లి రవి, ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్ నడిపల్లి అభిషేక్ రావు కోశాధికారి చెలుపూరి సతీష్ పలాడి శ్రీనివాసరావు మోదం పల్లి రాజేశం వాసర్ల జోసెఫ్ టిఆర్ఎస్ నాయకులు కవితా సరోజన తోట వేణు చిరంజీవి నూతి తిరుపతి తోకల రమేష్ జనగాం మల్లేష్ ఉప్పులేటి తిరుపతి మీసరాజు మురళీకృష్ణరాజు ఆరిఫ్ కొప్పుల శ్రీనివాస్ రవీందర్ కరట రాములు దేవేందర్ మల్లారెడ్డి వేణు ప్రసాద్ కుమార్ సుకుమార్ శ్రీకాంత్ ప్రసాద్ ఎండి మజార్ మధు సందీప్ వేణు సుకుమార్ పాల్గొన్నారు.



**నారాయణపురం పంచాయతీలో రెండు సంవత్సరాలుగా పేరుకుపోయిన పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న సర్పంచ్ మడకం. కుమారి ఆంధ్రయ్య...**

**అశ్వరావుపేట:( డిడి9 వార్త)**

నారాయణపురం కాలనీ మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న కాలనీవాసులను దృష్టిలో పెట్టుకొని రెండు సంవత్సరాలుగా పేరుకుపోయిన పనులను దగ్గర ఉండి జెసిపి సహాయంతో పైపులైన్లు సరిచేస్తూ డ్రైనేజీలు శుభ్రపరుస్తూ కాలనీవాసుల మన్ననులు అందుకుంటున్న మన అందరివాడు ఆంధ్రయ ప్రతి సమస్య తన దృష్టికి వచ్చిన ఆ పని వెంటనే తన సిబ్బందితో ముందుండి నడిపిస్తున్న ఆంధ్రయ పార్టీలకు అతీతంగా అందరిని కలుపుకుపోతూ ఏ ఒక్క సమస్యని ఉప సర్పంచ్ ఆకుల శ్రీను మరియు వార్డు మెంబర్స్ ని, సెక్రటరీ మహేశ్వరి, పంచాయతీ సిబ్బందిని చర్చించి కలుపుకుపోతూ పంచాయితీ పెద్దలు, ప్రజల మన్ననలు పొందుతున్న మడకం కుమారి,ఆంధ్రయ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జాతీయ స్కూల్ గేమ్స్‌లో భద్రాచలం కుర్రాడి 'ఆల్ రౌండ్' అదరహో

- **60 పరుగులు.. ఒక వికెట్.. ఒక రనౌట్**
- **ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన హృషికేష్ ప్రధాన్..**
- **క్వార్టర్ ఫైనల్స్ కు దూసుకెళ్లిన తెలంగాణ జట్టు**

**భద్రాచలం జనవరి 21 ( డిడి9 వార్త )**

రాజస్థాన్ వేదికగా జరుగుతున్న 69వ జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్‌లో భద్రాచలం పట్టణానికి చెందిన క్రికెట్ ఆణిముత్యం హృషికేష్ ప్రధాన్ అద్భుత ప్రదర్శనతో మెరిశాడు. బుధవారం జరిగిన కీలక పోరులో బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ ఇలా మూడు విభాగాల్లోనూ సత్తా చాటి తెలంగాణ జట్టును విజయపథంలో నడిపించాడు. హృషికేష్ వీరోచిత పోరాటంతో తెలంగాణ జట్టు ఘనవిజయం సాధించి, టోర్నమెంట్‌లో క్వార్టర్ ఫైనల్స్‌కు బెర్తును ఖరారు చేసుకుంది.

**విధ్వంసకర బ్యాటింగ్.. పొదుపైన బౌలింగ్**

టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన తెలంగాణ జట్టులో హృషికేష్ ఆరంభం నుంచే ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 28 బంతుల్లోనే 4 ఫోర్లు, 3 భారీ సిక్సర్ల సాయంతో 60 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అనంతరం బౌలింగ్‌లోనూ సత్తా చాటుతూ.. 3 ఓవర్లలో కేవలం 15 పరుగులు మాత్రమే ఇచ్చి ఒక కీలక వికెట్ పడగొట్టాడు. ఇక ఫీల్డింగ్‌లో మెరుపు వేగంతో స్పందించి ప్రత్యర్థి జట్టులోని ప్రధాన బ్యాట్స్‌మన్‌ను రనౌట్ చేయడం మ్యాచ్‌కే హైలెట్‌గా నిలిచింది.

**హర్షం వ్యక్తం చేసిన కోచ్‌లు**

భద్రాచలం 'చేతన క్రికెట్ అకాడమీ'లో శిక్షణ పొందుతున్న హృషికేష్ ప్రతిభపై అకాడమీ ప్రధాన కోచ్ చరణ్ తేజ హర్షం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో ఇంతటి అద్భుత ప్రదర్శన చేయడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. హృషికేష్ ప్రదర్శనను SGF తెలంగాణ టీం కోచ్‌లు, టీం మేనేజ్‌మెంట్ ప్రత్యేకంగా అభినందించారు. హృషికేష్ విజయం పట్ల భద్రాచలం




క్రీడాకారులు, స్థానికులు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలుపుతున్నారు.




## ప్రజా సేవా లయన్స్ క్లబ్ లక్ష్యం : డాక్టర్ కాపా మురళీ కృష్ణ

- **17 సంవత్సరాలుగా సామాజిక సేవలు**
- **ఎంతోమంది నిరుపేదలకు ఆర్థిక సహాయం**

**వైరా, జనవరి 21(డిడి9 వార్త ):**

స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత 17 సంవత్సరాలుగా సమాజంలో అత్యంత నిరుపేదలకు ఆర్థిక సహాయంతో పాటు ఎన్నో సేవలు అందించామని ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ వివరించారు. వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు ఆధ్వర్యంలో వైరాకు చెందిన కేశవ రాణి కి బుధవారం సాయిబాబా మందిరంలో రాయితీతో కూడిన కుట్టు మిషన్ ను అందించారు ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ సమాజసేవే పరమావధిగా లయన్స్ క్లబ్ నుండి ఎంతో మందిని ఆదుకున్నామని పేదలను నిరుపేదలను విద్యార్థులను వృద్ధులను చేయూతనందించి కులాలకు మతాలకు అతీతంగా సేవలందించామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పేద వర్గాలు లేని సమాజం చూడటమే లయన్స్ క్లబ్ ల ధ్యేయమని అన్నారు. 17 సంవత్సరాలుగా నిరుపేద విద్యార్థులకు పైచదువుల నిమిత్తం ఆర్థికంగా కూడా ఆదుకున్నామని క్లబ్ ద్వారా చదువులో రాణించి ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని ఆయన తెలిపారు. అన్ని వర్గాల వారిని ఆదుకుంటూ సమాజానికి సేవలు అందిస్తున్నామని డాక్టర్ మురళీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ రావ్, క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు,ఎల్ సి ఎఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు, లయన్స్ క్లబ్ మహిళా కోఆర్డినేటర్ సునీత పాల్గొన్నారు.

# బోటితండా సర్పంచ్ తులసీరాం మృతి

- **నివాళులర్పించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

**డిడి9 వార్త జనవరి21 ఖమ్మం బ్యూరో(-కారేపల్లి) :**

కారేపల్లి మండల పరిధిలోని బోటితండా గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య తులసిరాం(45) బుధవారం ముఖ్యంగా ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తులసీరాం పరిస్థితి విషమించడంతో మృతిచెందారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో తులసీరామ్ బోటితండా సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్పంచుగా ప్రమాణ స్వీకారం చేసిన మరుసటి రోజే తులసీరామ్ అనారోగ్యానికి గురి కావడంతో కుటుంబ సభ్యులు ఖమ్మం పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. కొద్దిరోజుల పాటు అక్కడే చికిత్స పొందిన తులసిరాం ఆరోగ్య పరిస్థితి మరింత క్షీణించడంతో వైద్యుల సలహాతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు. మృతి చెందిన సర్పంచ్ తులసీరామ్ కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

**నివాళులర్పించిన వైరా ఎమ్మెల్యే, సీపిఎం నేతలు**

సర్పంచ్ తులసీరామ్ మృతదేహాన్ని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ , కాంగ్రెస్ నాయకురాలు మంజుల, సీపీఎం నాయకులు పీ.సోమయ్య, భూక్య



వీరభద్రం, మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు, అజ్మీర శోభన్ , వివిధ పార్టీల నాయకులు సందర్శించి నివాళులర్పించారు.

## పంచాయతీ పాలకవర్గాలు మారాయని కార్మికులను తొలగించొద్దు

- నెలకు రూ.26,000 కనీస వేతనం ఇవ్వాలి
- ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్



**పెద్దపల్లి బ్యూరో, జనవరి21 (డిడి9 వార్త):**
పంచాయతీ ఎన్నికల అనంతరం కొత్త పాలకవర్గాలు అధికారంలోకి వచ్చాయని గ్రామ పంచాయతీ కార్మికులను తొలగిస్తామని బెదిరింపులు చేయడం సరికాదని ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ హెచ్చరించారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి, ప్రతి పంచాయతీ కార్మికునికి నెలకు రూ.26,000 కనీస వేతనం ట్రెజరీల ద్వారా నేరుగా చెల్లించాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు. అలాగే పంచాయతీ కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు అమలు చేయాలని, నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కరోనా కాలంలో పంచాయతీ కార్మికుల సేవలను ప్రభుత్వం గుర్తించి, మార్చి బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## గిరిజన విద్యాభివృద్ధికి మరో కీలక ముందడుగు

- గిరిజన ఆశ్రమ పాఠశాల సి సి రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం..
- పాఠశాలల అభివృద్ధికి కావలసిన అన్ని మౌలిక వసతులను దశల వారీగా కల్పిస్తామన్న ఎమ్మెల్యే.

**మణుగూరు. జనవరి 21 (డి డి 9వార్త)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో రూ.5 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న సిసి రోడ్డు నిర్మాణానికి బుధవారం నాడు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు. గిరిజన విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే సంకల్పంతో చేపట్టిన ఈ అభివృద్ధి కార్యక్రమం ద్వారా పాఠశాల పరిసరాల్లో రవాణా సౌకర్యం మరింత మెరుగవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుమాట్లాడుతూ..గిరిజన విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యాభ్యాసం చేయాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అన్నారు. పాఠశాలల అభివృద్ధికి అవసరమైన అన్ని మౌలిక వసతులు దశలవారీగా కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో...ఎం.ఆర్.ఓ నరేష్,ఎం.పి.ఓ వెంకటేశ్వర్లు,ఐటిడిఏ - ఈఈ మధుకర్,ఐటిడిఏ - ఏఈ ఐవిఎన్ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, ప్రధానోపాధ్యాయురాలు (HM) మహాలక్ష్మి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ సైదులు,మైనారిటీ కాంగ్రెస్ అధ్యక్షులు రహీం పాషా,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి,సింగారం ఉపసర్పంచ్ గాండ్ల సురేష్ ,కూనవరం ఉపసర్పంచ్ కోటుం మనోజ్ కుమార్, విప్పల సింగారం ఉపసర్పంచ్ గోరంట్ల కనకయ్య, వార్డు సభ్యులు కోలపిన్ని మానస, కృష్ణవేణి, శ్వేతన్, పాషా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోలమూరు రాజు, జివి, కుర్రం రవి, బానోత్ లక్ష్మణ్, పాతూరీ వెంకన్న, గోగినేని వరలక్ష్మి,రామ్ రెడ్డి. మరియు ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ములుగు కొత్త మునిసిపాలిటీలో కొలువుదీరేది ఎవరో ?









- కాంగ్రెస్ పార్టీకి ప్రతిష్టాత్మకం
- కాంగ్రెస్ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా వంగ సుమలత ?
- టిఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా సకినాల భవాని ?
- ములుగు మున్సిపాలిటీ పై మంత్రి సీతక్క ఫోకస్

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ ములుగు మున్సిపాలిటీ పై కొలువుదీరేది ఎవరో అని చర్చ కొనసాగుతుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉండడం వల్ల ములుగులో మంత్రి సీతక్క ములుగు మున్సిపల్ చైర్మన్ ఎలాగైనా కైవసం చేసుకోవాలనే యోచనలో ఉన్నట్లుగా తెలుస్తుంది. ములుగు మున్సిపాలిటీలో బీసీ ఓటర్లు ఎక్కువ శాతం ఉండడం అందులో మహిళల శాతం ఎక్కువగా ఉండే కారణంగా ములుగు మున్సిపాలిటీ చైర్మన్ బీసీ మహిళకు కేటాయించారు. కాంగ్రెస్ పార్టీ నుండి బీసీ సెల్ ములుగు జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్ భార్య వంగ సుమలతను బరిలో దించేందుకు రంగం సిద్ధమైనట్లుగా తెలుస్తుంది. అలాగే టిఆర్ఎస్ పార్టీ నుండి మాజీ జెడ్పిటిసి సకినాల భవాని పేరు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా ఖరారు అయినట్లుగా ప్రచారం అవుతుంది. ఈ నేపథ్యంలో గత పది రోజుల క్రితమే ములుగు మున్సిపల్ ఎన్నికల ఓటర్ల తుది జాబితాను అధికారులు సిద్ధం చేశారు. ములుగు మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 20 వార్డులు ఉండగా 13 963 మంది ఓటర్లు ఉన్నారు. వార్డుల వారీగా ఓటర్లు ఈ విధంగా ఉన్నారు. ఒకటో వార్డులో 671 మంది, ఓటర్లు రెండవ వార్డులో 738 మంది, మూడో వార్డులో 752 మంది, నాలుగో వార్డులో 773 మంది, 5వ వార్డులో 654 మంది, ఆరో వార్డులో 627 మంది, ఏడవ వార్డులో 735 మంది, ఎనిమిదో వార్డులో 697 మంది, 9 వ వార్డులో 695 మంది, 10 వ వార్డులో 746 మంది, 11 వ వార్డులో 711 మంది, 12 వ వార్డులో 790 మంది, 13 వ వార్డులో 68 మంది, 14 వ వార్డులో 756 మంది, 15వ వార్డులో 759 మంది, 16వ వార్డులో 616 మంది, 17 వ వార్డులో 629 మంది, 18 వ వార్డులో 638 మంది, 19 వ వార్డులో 614 మంది, 20వ వార్డులో 674 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు ప్రకటిస్తూ మున్సిపాలిటీ కార్యాలయం లో ప్రదర్శించారు. మున్సిపాలిటీలో మొత్తం 13693 మంది ఓటర్లు ఉండగా వీరిలో మహిళలు అధికంగా ఉన్నారు పురుష ఓటర్ల సంఖ్య 6661 మంది ఉండగా మహిళా ఓటర్లు 7300 మంది ఇతరులు ఇద్దరు ఉన్నారు. ములుగు మున్సిపాలిటీ పరిధిలో ఒకటో వార్డులో జీవంతరావు పల్లి, గణేష్ లాల్ పల్లి, రెండవ వార్డులో పాల్సపల్లి, గడి గడ్డ, మూడో వార్డులో బెస్తవాడ, వడ్డెర వాడ, సఫైవ్ వాడ, సుభాష్ నగర్, నాలుగో వార్డులో గాంధీ పార్క్ ఏరియా లక్ష్మీ నగర్ బస్టాండ్ ఏరియా డీలర్ ఫంక్షన్ హాల్ ఏరియా లిటిల్ ఫ్లవర్ పాఠశాల ఏరియా ఐదవ వార్డు బృందావన కాలనీ ఎస్సీ కాలనీ ఆరో వార్డు కాపు వాడ ఏడో వాడు మాధవపల్లి యూనివర్సిటీ కాలనీ దుర్గా కాలనీ ఎనిమిదో వార్డు ప్రేమ్ నగర్ ప్రగతి కాలనీ స్టార్ ఆస్పత్రి వెనుక వైపు ఆదర్శ కాలనీ 9 వ వార్డు కృష్ణ కాలనీ, బీసీ కాలనీ, సాధన స్కూల్ ఏరియా, బండారుపల్లి మెయిన్ రోడ్ ఏరియా, 10వ వార్డు హనుమాన్ టెంపుల్ ఏరియా, పోచమ్మ టెంపుల్ ఏరియా, జమా మసీదు ఏరియా, వండారుపల్లి మెయిన్ రోడ్ ఏరియా, 11 వ వార్డు బండారుపల్లి, శివారులోని వీరన్న గుడి, ప్రాంతం సర్దార్ వల్లభాయ్ పటేల్ కాలనీ, మదర్ తెరిసా కాలనీ, అటల్ బీహార్ వాజ్పేయి కాలనీ 12వ వార్డు మాత్మ గాంధీ కాలనీ, బండారుపల్లి మెయిన్ రోడ్, ఏరియా వివేకానంద కాలనీ, జవహర్లాల్ నెహ్రూ కాలనీ 13వ వార్డు జగ్జీవన్ రామ్ కాలనీ, సుభాష్ చంద్రబోస్, కాలనీ భగత్ సింగ్ కాలనీ, బండారుపల్లి మెయిన్ రోడ్, ఏరియా 14 వ వార్డు ములుగు శివారులో మీ అనుమాన కాలనీ, ఎంపీడీవో కాలనీ, చాకలి వాడ, ఫారెస్ట్ కార్యాలయం ఏరియా, కలెక్టర్ కార్యాలయం ఏరియా 15 వ వార్డు రంగారావుపల్లి, పాత పోలీస్ స్టేషన్, మీడియా కోర్ట్ ఏరియా, 16వ వార్డు నాయకపు వాడ, పైడిమల్ల వీధి, ఏపీజీవీబీ బ్యాంక్ ఏరియా 17వ వార్డు శివాలయం వెనుక, ఎక్సైజ్ కార్యాలయం ఏరియా 18 వ వార్డు పకీరు వాడ, గొల్లవాడ, మార్కెట్ ఏరియా 19వ వార్డు వ్యూవర్స్ కాలనీ, పెద్దమ్మగుడి 20 వ వార్డు ప్రభుత్వాసుపత్రి ఏరియా నాయకపూర్వాడ మున్సిపల్ కార్యాలయం ఏరియాలో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

**ములుగు మున్సిపాలిటీ కాంగ్రెస్ కు ప్రతిష్టాత్మకం**
**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సుమలత ?**
**మున్సిపాలిటీ గెలుపు పై సీతక్క ఫోకస్**

ములుగు మున్సిపాలిటీ చైర్మన్ పదవి గెలుపు కాంగ్రెస్ పార్టీకి ప్రతిష్టాత్మకంగా మారింది. పార్టీ అభ్యర్థిని ఎలాగైనా గెలిపించుకోవాలని యోచనలో మంత్రి సీతక్క ఉన్నట్లుగా తెలుస్తోంది. ములుగు మున్సిపాలిటీ పరిధిలో యాదవుల ఓట్లు అధికంగా ఉండడంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ములుగు జిల్లా బీసీల అధ్యక్షులు వంగ రవి యాదవ్ భార్య వంగ సుమలతను బరిలో దించేందుకు సిద్ధమైనట్లుగా తెలుస్తుంది. వంగ సుమలత గతంలో ములుగు మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచిగా ప్రజలకు సేవలు అందించారు. అలాగే ఆమె భర్త వంగ రవి యాదవ్ ములుగు పట్టణంతో పాటు జిల్లా ప్రజలకు సుపరిచితులు. యాదవ సామాజిక వర్గం ఓటర్లు ములుగు పట్టణ కేంద్రంలో అధికంగా ఉండడంతో సుమలత గెలుపు సులభం కానున్నట్లుగా కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించిన యువ నాయకుడు వంగ రవి యాదవ్ కు పార్టీ పదవుల సముచిత స్థానం దక్కినప్పటికీ ప్రజా ప్రతినిధిగా ఎలాంటి పదవి దక్కలేదు. ఈ క్రమంలో ఆయన దృష్టి అంతా మున్సిపల్ చైర్మన్ పదవి పైనే ఉండడం, మంత్రి సీతక్కను చైర్మన్ పదవి తమకు ఇవ్వాలంటూ కోరడం జరిగింది. అదృష్టవశాత్తు ములుగు మున్సిపాలిటీ చైర్మన్ బీసీ మహిళకు రిజర్వ్ కావడంతో ఆయనకు కలిసి వచ్చింది.

**టిఆర్ఎస్ అభ్యర్థిగా సకినాల భవాని ?**

ములుగు మున్సిపాలిటీ ఎన్నికలకు రంగం సిద్ధమైన నేపథ్యంలో టిఆర్ఎస్ పార్టీ నుండి మాజీ జెడ్పిటిసి సకినాల భవానినీ అభ్యర్థినిగా ఖరారు చేస్తున్నట్లుగా ప్రచారం జరుగుతుంది. మాజీ జెడ్పిటిసి కావడం, భవాని తో పాటు ఆమె తండ్రి సకినాల శోభన్ ములుగు ప్రజలకు పరిచయం. టిఆర్ఎస్ పార్టీ నుండి సకినాల భవానిని బరిలో దింపి మున్సిపల్ చైర్మన్ పదవిని కైవసం చేసుకోవాలనే దిశగా ఆ పార్టీ వర్గాలు యోచిస్తున్నట్లుగా సమాచారం.

## రామప్ప దేవాలయం ను సందర్శించిన కేంద్ర అధికారులు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
మండలం లోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయంను మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి హైదరాబాద్ సంస్థ లో శిక్షణ పోందుతున్న 70 మంది అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ భారత్ దర్శన్ స్టడీ టూర్ లో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమాశంకర్లు పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ ఆలయ చరిత్ర శిల్పకళా ప్రాముఖ్యత గురించి వారికి వివరించారు.

వారి వెంట ఎంసిహెచ్ఆర్డి అధికారులు శ్రీకాంత్, రవి, ఆర్ ఐ రమేష్ టూరిస్ట్ పోలీస్ లు ఉన్నారు.



# ఎదురెదురు ద్విచక్ర వాహనాలు డీ ఒకరి మృతి..

**జనవరి 21 డిడి 9 వార్త వెంకటాపురం.**



వెంకటాపురం మండలం మరికాల గ్రామానికి చెందిన పానుగంటి వెంకటేశ్వర్లు (52)s/o రామ్మూర్తి వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన సమీప బంధు వు కందాల చందు తో కలిసి నిత్యావసర వస్తువులకని సోమవారం సాయంత్రం వెంకటాపురం మండల కేంద్రానికి ద్విచక్ర వాహనంపైవచ్చి తిరిగి ఇంటికి వెళ్తుండగా రంగరాజపురంకాలనీ సబ్ స్టేషన్ వద్ద.. మరి కాల నుంచి ఎదురుగా వస్తున్న ఛత్తీస్గడ్ రాష్ట్రం పూల్లోడు గ్రామం చెందిన కమల్ రామ్ అనే వ్యక్తి ఆజాగ్రత్తగా అతివేగంతో ద్విచక్ర వాహనంతో.. వెంకటేశ్వర్లు ప్రయాణిస్తున్న వాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో ద్విచక్ర వాహనంపై వెనక కూర్చున్న వెంకటేశ్వర్లు రోడ్డుపై పడిపోగా.. తలకు నుదుటిమీద మరియు కుడికాలకు బలమైన గాయాలైనవి. స్థానికులు ఇచ్చిన సమాచారంతో 108 సిబ్బంది గాయపడిన ఇద్దరిని వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్య నిమిత్తం ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి స్థానిక వైద్యులు రిఫర్ చేయగా అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రోజు రాత్రి 10 గంటల సమయంలో పరిస్థితి పూర్తిగా విషమించడంతో మృతి చెందడం జరిగింది. మృతుడి భార్య పానుగంటి నాగమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనదని వెంకటాపురం పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ కొప్పుల తిరుపతిరావు తెలియజేయడం జరిగింది.

# చిరు మల్ల గ్రామంలో ఘనంగా శ్రీ సమ్మక్క సారలమ్మ మినీ మేడారం జాతర

**కరక గూడెం జనవరి 22 (డిడి 9 వార్త):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం లోని చిరుమళ్ళ గ్రామంలో చందా వారి ఇలవేల్పు ఆదిశక్తి లోకమాత శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లి మినీ మేడారం జాతరను జనవరి 27 నుంచి జనవరి 31 వరకు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. దేవర బాల చందా రామారావు గారు మాట్లాడుతూ... కొంగల చెరువు గుట్టపై స్థిరనివాసం ఏర్పరచుకున్న మహాదేవతలను భక్తులు ప్రత్యక్షంగా దర్శించుకునే అరుదైన అవకాశం ఈ జాతరగా నిర్వహకులు తెలిపారు.

ప్రాచీన కాలం నుంచి కోయ (ఆదివాసి) సాంప్రదాయాలు ఆచారాలకు అనుగుణంగా రెండు సంవత్సరాలకు ఒకసారి చిరుమల్ల గ్రామంలో ఈ జాతరను నిర్వహిస్తూ వస్తున్నారు. వేలాది మంది భక్తులు తరలివచ్చే ఈ జాతరలో కోయ వారి సాంప్రదాయ నృత్యాలు వాయిద్యాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని తెలిపారు. భక్తులు తల్లి దీవెనలు పొంది మొక్కుబడులు చెల్లించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు

కార్యక్రమ వివరాలు:

జనవరి 27 మంగళవారం జాతర ప్రారంభోత్సవం, దేవత కుంకుమ పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించి రాత్రి 12 గంటల వరకు మండవెలుగుట జరుగుతుంది

జనవరి 28 బుధవారం ఒక్కపొద్దు జరగనుండగా రాత్రి 10 గంటలకు శ్రీ సార్లమ్మ తల్లి మేల తాళాలతో గుడికి ప్రవేశిస్తారు. జనవరి 29 గురువారం నిండు జాతరగా వనదేవతలు గుట్ట దేవతలు గుడికి చేరుకుంటారు. అర్ధరాత్రి 12 గంటలకు శ్రీ సమ్మక్క పగిడిద్దరాజుల కళ్యాణం నిర్వహించి తెల్లవారుజామున నాలుగు గంటలకు గంగా స్నానం అనంతరం తల్లులు గుడికి చేరుకుంటారు. జనవరి 30 శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి శంకు పండగ మొక్కుబడులు జరుగుతాయి జనవరి 31 శనివారం తల్లిని వన ప్రవేశం చేయనున్నారు. ఈ జాతరకు వడ్డేగా సిద్దబోయిన వెంకటేశ్వర్లు, చందా మధు చలపతిగా దాట్ల మోహన్ రావు వ్యవహరిస్తున్నారు. దేవరపాల చందా రామారావు (8341273684, 9542383315) తో పాటు పోలేబోయిన నరసింహారావు, చందా వెంకటనారాయణ, పోలె బోయిన గోపి, చందా జలంధర్, చర్ప సత్యనారాయణ, చందా సమ్మయ్య, చర్ప పాపయ్య, ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో కొబ్బరికాయల అమ్మకం జరగనుండగా గ్రామ పెద్దలు యూత్ కమిటీ సహకారంతో జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు అని తెలిపారు

# ఘనంగా జరిగిన భక్త మార్కండేయ మహర్షి జయంతి వేడుకలు

- **భక్త మార్కండేయుని ఆదర్శాలు నేటి యువతకు మార్గదర్శకమన్న వక్తలు**
- **పద్మశాలియులు అంతా ఐక్యంగా నిలిచి ముందుకు సాగాలని పిలుపు.**



**మణుగూరు. జనవరి 21 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం సమితి సింగారం పద్మశాలి భవనం నందు శ్రీశ్రీశ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు మాట్లాడుతూ..పద్మశాలి కుల వంశోద్ధారకుడు, ధర్మ పరిరక్షకుడు అయిన భక్త మార్కండేయుని జయంతిని ఘనంగా జరుపుకోవడం గర్వకారణం అన్నారు. చిన్న వయసులోనే సత్యం, ధర్మ మార్గాలలో నడిచి,శివభక్తితో మృత్యువుని జయించిన మహానుభావుడిగా ఆయన ఆదర్శాలు నేటి యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు.పద్మశాలి కులస్తులంతా ఐక్యంగా నిలిచి విద్య, ఉపాధి,సామాజిక సేవా రంగాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత రాష్ట్ర కార్యదర్శి, మణుగూరు పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ దుస్సా సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి కోట శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు తుమ్మ లక్ష్మీనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్వరపు రమేష్, ప్రధాన కార్యదర్శిలు కొలిపాక ప్రభాకర్, దాసరి విశేషం గంగిశెట్టి శ్రీనివాస్ శ్రీపురం కోటేశ్వరరావు తాటి సత్యనారాయణ యరం రత్నాకర్ దాసరి అనిల్ కుమార్ పద్మ బ్రాహ్మణుడు గుండారపు వెంకటేశ్వరరావు కానూరి రామకృష్ణారావు ఆమంచి సత్యనారాయణ గోదారి రాజేశ్వరరావు కూచన మల్లేష్ జాగిరపు కనకయ్య కూచన రవి ఆడెపు శ్రీనివాస్ భోగి వెంకన్న తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.






# డివైడర్‌ను ఢీ కొట్టిన లారీ

**మంథని, జనవరి 21 (డిడి 9 వార్త)**

రామగిరి మండలంలోని లద్నాపూర్ గ్రామ సమీపంలో నూతనంగా నిర్మించిన రోడ్డుపై ఉన్న డివైడర్‌ను లారీ ఢీ కొట్టిన ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో డివైడర్ గా ధ్వంసమైంది. ప్రమాద సమయంలో రోడ్డుపై ఇతర వాహనాలు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టినట్లు తెలిపారు. రోడ్డుపై వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని పోలీసులు సూచించారు.




# ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం...

**జనవరి 21 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల కేంద్రంలో మేడారం మహా జాతరను పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం బస్టాండ్ ఆవరణలో నిలిపే బస్సుల కోసం వెంకటాపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జమ్మిలాల్, పంచాయతీ కార్యదర్శి గగ్గూరి ప్రవీణ్ సమన్వయంతో గ్రామపంచాయతీ సిబ్బంది ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ ఈనెల జరగబోయే మేడారం మహా జాతరకు.. చత్తీస్గడ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చే భక్తులకు వెంకటాపురం ఆర్టీసీ బస్టాండ్ నుంచే బస్సు సేవలు అందుబాటులో ఉంటాయని.. దీనిని దృష్టిలో ఉంచుకొని బస్టాండ్ పరిసర ప్రాంతాలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.

# అత్తింట్లో అల్లుడు దొంగతనం

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో (బయ్యారం),జనవరి 21.**

బయ్యారం మండలంలోని సంతులాల్ పోడు గ్రామపంచాయతీ పరిధిలో గోలి కలమ్మ ఇంట్లో ఈ నెల 19న దొంగతనం చేసి ఒకటిన్నర తులాల బంగారం పోవడంతో బాధితురాలు స్థానిక పోలీస్ స్టేషనులో పిర్యాదు చెయ్యగా కేసు నమోదు చేసినట్లు సీఐ రవీందర్ తెలిపారు.ఎస్ఐ తిరుపతి విచారణ చేసి కేసు చేదించారు. కారేపల్లి గ్రామానికి చెందిన దారా రాంబాబు అత్తింట్లో అల్లుడే దొంగతనం చేసినట్లుగా గుర్తించి అతనిపై కేసు నమోదు చేసి బుదవారం రిమాండ్ చేసినట్లు స్థానిక పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో సీఐ పేర్కొన్నారు.





## వాహనదారులు సరైన ధ్రువపత్రాలను కలిగి ఉండాలి..

- **రోడ్డు భద్రత పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగివుండాలి... డీఎస్పీ రవీందర్ రెడ్డి.**
- **మణుగూరు పోలీసు శాఖ ఆధ్వర్యంలో "కమ్యూనిటీ కాంటాక్ట్" ప్రోగ్రామ్.**

**మణుగూరు.జనవరి 21 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శేషగిరినగర్ ప్రాంతంలో బుధవారం నాడు మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని,అతివేగం అనర్థాలకు దారితీస్తుందని, మద్యం సేవించి వాహనం నడుపరాదని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత పై అవగాహన కలిగి ఉండాలని ప్రజలకు సూచించారు. నేరాల నియంత్రణలో పోలీసులకు సహకరించాలని, ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## ఏజెన్సీగ్రామాల్లో పర్యటించిన మడేపూర్ణిమ,,!!

- **గంగారంలో శుభకార్యానికి హాజరైన పూర్ణిమ,,**
- **పూర్ణిమ రాకతో గిరిజనుల్లో వెల్లువిరిసిన ఆనందం...**
- **నూతనవధు- వరులను ఆశీ ర్వదించిన మడెపూర్ణిమ దంపతులు,,**

**ఏటూరునాగారం క్రైం డిడి9 వార్త జనవరి 21**

ఏజెన్సీలొని గ్రామాలలో మడెపూర్ణిమ పర్యటించారు,మండలంలోని గంగారం ఎస్టీకాలనీలో గౌరబోయి పద్మ వెంకన్న ఇంట్లొవివాహం కు హాజరయ్యారు, శుభకార్యానికి కాంగ్రేసు పార్టీ ములుగు జిల్లా సీనియర్ నాయకులురాలు మడెపూర్ణిమ రావడం బందువులను కలుసుకుని అభినందనలు తెలిపారు నూతనవధు వరులను ఆశీర్వదించారు గిరిజనుల్లొ ఆనందం వెల్లువెరిసింది చాలాకాలానికి కలుపుకోబడ్డ ఎంతో సంతోషంగా ఉందన్నారు భూపతిపురం సర్పంచు ఎట్టివెంకటనర్సయ్య కూడా ఈవిధంగా శుభకార్యాలకు వచ్చిబంధుత్వాలను కలుపుకునెదన్నారు తండ్రిబాటలొ కూతురు నడుస్తు గిరిజనుల కోసం అభివృద్ధి విషయాలను తెల్సుకోవడం సూచనలు భవిష్యత్తు కోసం మాట్లాడుకోవడం ఎఅతొబాగుందన్నారు గ్రామాలలొ పర్యటిస్తు బాగోగులను తెల్సుకుంటున్నట్లు తెలుపారు

# మేడారంలో క్యాబినెట్ మీటింగ్ లో ఆదివాసి సమస్యలపై ఎందుకు చర్చించలేదు..?

- **జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనేం.సాయిదొర.**

**జనవరి 21 డిడి 9 వార్త వెంకటాపురం.**

మేడారంలో రాష్ట్ర క్యాబినెట్ సమావేశం గిరిజనుల కోసమా లేక గిరిజనేతల కోసమా అని జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర ప్రశ్నించారు. బుధవారం వెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జి ఎస్ పి మండల కార్యకర్తల సమావేశంలో జిఎస్పి ములుగు జిల్లా అధ్యక్షులు ప్రతాపు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనేం సాయి దొర. మాట్లాడుతూ మేడారం సమ్మక్క, సారక్క ఆదివాసి ఇలవేల్పుల జాతరను గిరిజనేతరుల చేతిలోకి ప్రభుత్వం పంపించిందన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. 5 షెడ్యూల్ ఏరియాలో సమ్మక్క, సారక్క బ్రిటిష్ కాలంలోనే బ్రిటిష్ వాళ్ళని



ఎదిరించి పోరాటం చేసిన ఘనత శ్రీ సమ్మక్క, సారక్కకి దక్కిందని ఆయన అన్నారు. ఈరోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమ్మక్క, సారక్క సాక్షిగా క్యాబినెట్ మీటింగ్ నే ఏర్పాటు చేశానని ఆయన గొప్పగా చెప్పుకుంటున్నాడని విమర్శించారు. 5వ షెడ్యూల్ ఏరియాలకు వచ్చి ఉన్నావు, ఆదివాసీలకు వ్యతిరేకంగా ఆయన ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి ఏజెన్సీ చట్టాలను గౌరవించలేకపోవడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. క్యాబినెట్ మంత్రివర్గంలో ఆదివాసి ఎమ్మెల్యేలకు ఆదివాసి చట్టాల గురించి తెలియదా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. మేడారం జాతరకి రూ.250 కోట్లు ఇచ్చారని తెలంగాణ ముఖ్యమంత్రి గారే చెప్పారు కదా అక్కడ మేడారం జాతరలు నాణ్యతమైన రోడ్లు లేవు, లైట్లు లేవు అని ఎద్దేవా చేశారు. ఇదేనా నీ బాగోతం అని ఆయన మండిపడ్డారు. ఏజెన్సీచట్టాల గురించి రేవంత్ రెడ్డి ఏం తెలుసని ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశంలో ఆదివాసి ఎమ్మెల్యేలు నిద్రపోతున్నారా? మేడారం జాతరలో రూ. 250 కోట్లపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి సమస్యలపై క్యాబినెట్లో ఎందుకు చర్చించలేదు అని సూటిగా ప్రశ్నించారు. దీనికి ఆదివాసి ఎమ్మెల్యేలు జవాబుదారీగా ఉండవలసి వస్తుందని ఆయన అన్నారు. షెడ్యూల్ ఏరియాలో 3 జీవోను అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తుంటే, ఈ తెలంగాణ ముఖ్యమంత్రి నిద్రపోతున్నాడా? అని ప్రశ్నించారు. మేడారం జాతరకొచ్చి సమ్మక్క, సారక్కను గిరిజనేతరుల చేతుల్లో పెట్టాడని అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం రావటానికి కారణం ఆదివాసీలు కూడా నిరంతర ఉద్యమాలు చేసి సమ్మక్క, సారక్క లాగానే ప్రాణాలు వదిలారని ఆయన గుర్తు చేశారు.

# పురపాలక ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి....

- **రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని.**
- **మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై వీడియో కాన్ఫరెన్స్**
- **సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్.**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

పురపాలక ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అవసరమైన ఏర్పాట్లు చేసి సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.

మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మా




ట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ త్వరలో కమిషన్ విడుదల చేస్తుందని, షెడ్యూల్ రాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, పులపాలక ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ పరిశీలన, పోలింగ్ నిర్వహణ కౌంటింగ్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేసుకోవాలని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ను నియమించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ సౌకర్యం ఉండాలని, ప్రతి పోలింగ్ కేంద్రం బయట సిసి కేమేరా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సోషల్ ఎలిమెంట్స్ ను బైండోవర్ చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార పరిశీలన, కౌంటింగ్ కేంద్రాలు పోలింగ్ కేంద్రాల వద్ద సాధ్యమైన మేర డ్రోన్ కెమెరాలను వినియోగించాలని సూచించారు. ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి మాస్టర్ ట్రైయినర్లు జిల్లాకు చేరుకుంటారని, సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఎలక్టోరోల్ కు సంబంధించిన అన్ని ఫిర్యాదుల పరిష్కారం చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ, ములుగు కొత్త మున్సిపాల్టీ లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ జాబితా ప్రచురణ పూర్తి చేశామని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న వసతుల వివరాలు టి పోల్ లో నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి మునిసిపాలిటీ పరిధిలో అన్ని చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి పోలి కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్, బయట సీసీ కెమెరా ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ గుర్తింపు కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులకు మునిసిపల్ ఎన్నికల సంసిద్ధతపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాగులవంచ పోస్ట్ ఆఫీస్ నందు తపాల మేళ

**చింతకాని,జనవరి 21,(డిడి9 వార్త):**

ఖమ్మం ఈస్ట్ సబ్ డివిజన్ పరిధిలోని నాగులవంచ పోస్ట్ ఆఫీస్ నందు పోస్ట్ ఆఫీస్ కు సంబంధించిన అన్ని రకముల పథకములు ,ఇన్సూరెన్స్ పాలసీలు గురించి ఖమ్మం డివిజనల్

సూపరింటెండెంట్ వీరభద్ర స్వామివివరించినారు.ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ మేనేజర్ శ్రీ రాజేష్ ఇన్సూరెన్స్ పాలసీల యొక్క ప్రాముఖ్యతను టాటా ఇన్సూరెన్స్, ఆదిత్య బిర్లా,రిలయన్స్,వివిధఇన్సూరెన్స్ పథకములను గురించి వివరించారు.ఈకార్యక్రమంలో ఖమ్మం ఈస్ట్ సబ్ డివిజన్ ఇంస్పెక్టర్ నరసింహ, మెయిల్ ఓర్సల్ శ్రీ మల్లికార్జున్, ఎన్ యు జి డి ఎస్డివిజన్కార్యదర్శి ఎమ్ రాంప్రసాద్, నాగులవంచ పోస్ట్మాస్టర్ తోటకూరి పుల్లారావు, ఎన్ యు జి డి ఎస్ డివిజన్ గౌరవ అధ్యక్షులు పుల్లారావు, వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ రామయ్య , చింతకాని ఎస్ ఓ పోస్టల్ స్టాఫ్ పిఎంసోదరులుబాలాజీ, అఖిల , ఉస్మాన, ఏబీపీఎం సోదరులు సుధాకర్ , వంశి, నరేష్, జ్ఞానేశ్వర్, ఋషి, గోపి, రాష్ట్రపంచాయతీరాజ్ రికగ్నైజ్డ్ పెన్షనర్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అంబటిశాంతయ్య, పెద్ద సంఖ్యలో గ్రామ



స్తులు, ఆర్పిఎల్ఐ మేళాలో పాల్గొని దిగ్వి జయం చేశారు.

# రోడ్డు భద్రతకు విద్యార్థులే వారధులు

- **మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులకే శిక్ష**
- **ఒక్క ప్రమాదం.. ఎన్నో కుటుంబాలకు తీరని శోకం**
- **నిబంధనల ఉల్లంఘనే మృత్యుపాశం - భద్రాచలం ఎంవీఐ సంగం వెంకటపుల్లయ్య**



**భద్రాచలం, జనవరి 21 (డిడి9 వార్త)**

దేశ భవిష్యత్తుకు వారధులైన విద్యార్థులు రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని భద్రాచలం మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ) సంగం వెంకటపుల్లయ్య పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక టీజీఎం ఆర్ఎస్ అండ్ జెసి (TGMRS & JC) బాయ్స్ 1 కళాశాలలో 'రోడ్డు భద్రతా మాసోత్సవాల'ను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు.

**నిర్లక్ష్యం.. ప్రాణాంతకం**

ఈ సందర్భంగా ఎంవీఐ మాట్లాడుతూ, రహదారులను ఆటస్థలాలుగా మార్చుకోవడం ప్రాణాల మీదకు తెస్తుందని హెచ్చరించారు. "ఒక చిన్నపాటి నిర్లక్ష్యం నిండు ప్రాణాన్ని బలితీసుకోవడమే కాకుండా, ఆ కుటుంబానికి తీరని శోకాన్ని మిగులుస్తుంది. మన కోసం ఇంట్లో వేచి చూసే తల్లిదండ్రుల గురించి ప్రతి ఒక్కరూ ఆలోచించాలి" అని భావోద్వేగంగా పేర్కొన్నారు. అతివేగం, హెల్మెట్ లేకపోవడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లే యువత రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు**

మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్ట రీత్యా నేరమని, ఒకవేళ మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే వారి తల్లిదండ్రులనే బాధ్యులను చేస్తూ కఠిన శిక్షలు అమలు చేస్తామని స్పష్టం చేశారు. లైసెన్స్ లేకుండా స్టీరింగ్ పట్టుకోవడం ప్రమాదకరమని హెచ్చరించారు. ఏఎంవీఐలు ఫారూక్, రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు నడిపేవారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్ వాడకం ప్రాణ సంకటమని వివరించారు.

**చైతన్యవంతంగా సదస్సు**

సదస్సులో భాగంగా విద్యార్థులు అడిగిన పలు సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ జి. రాజసమ్మయ్య మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులను బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సిద్దెల రవి, రాంబాబు, సిబ్బందితో పాటు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కాళంగి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులంతా రోడ్డు నిబంధనలు పాటిస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

# కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన తహసీల్దారు

**బోనకల్,జనవరి21,(డీడీ9 వార్త):**

పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి పథకం వరం అని మండల తహసీల్దార్ మద్దెల రమాదేవి అన్నారు. బుధవారం మండల కార్యాలయంలో నారాయణపురం, గ్రామానిమి చెందిన లబ్దిదారులు సాధం నరసమ్మ,శీలం భూలక్ష్మి , కొండేటి లక్ష్మి, అలాగే రామాపురం లబ్దిదారులు కృష్ణవేణి,దివ్యలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడపిల్లలకు ఆర్థికంగా ఆదుకుంటున్నదని ఆమె అన్నారు. అంతకు ముందు నూతనంగా ప్రవేశ పెట్టిన గ్రామ సర్పంచ్ తో కలసి తహసీల్దారు రామదేవిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి గ్రామ అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నారాయణపురం గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సూర్యదేవర సుధాకర్,గ్రామ సర్పంచ్ కొంగల శ్రీనివాసరావు,ఉపసర్పంచ్ కరివేద కనకారావు,రామాపురం ఉప సర్పంచ్ బండి సంపూర్ణ,నరసింశెట్టి నరేష్ తదితరులు ఉన్నారు.



# ఇంటికొక మహిళ ఊరుకొక వాహనంతో మహిళలు కదం తొక్కండి

- **మధిర డివిజన్ ఐద్వా అధ్యక్షురాలు జొన్నలగడ్డ సునీత**



**బోనకల్,జనవరి 18,(డీడీ9 వార్త):**

ఈనెల 25 నుండి 28వ తారీకు వరకు హైదరాబాద్ మహానగరంలో జరుగుతున్న మహిళా సంఘం జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని బుధవారం గోవిందపురం ఎల్ గ్రామంలో మార్నింగ్ ప్రభాతభేరి మధిర డివిజన్ ఐద్వా అధ్యక్షురాలు జొన్నలగడ్డ సునీత,జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాల వద్ద నుంచి ర్యాలీ ప్రారంభమై ఒడ్డు మీదకు మహాసభలు విజయవంతం చేయాలని ఘనంగా ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షురాలు జొన్నలగడ్డ సునీత ,మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన హైదరాబాదు మహానగరంలో జరిగే బహిరంగ సభకు ఇంటికొక మహిళ ఊరుకొక వాహనం కదిలి రావాలి మహాసభలను విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు సర్పంచ్ మంద కరుణ మధిర డివిజన్ కమిటీ సభ్యులు నల్లమోతు వాని, మాజీ సర్పంచ్ కొమ్ము కమలమ్మ ,తమ్మారపు కోటేశ్వరి, దువ్వల నాగేంద్ర, ఆదూరి అంజమ్మ, మంద ఆరోగ్యం,ఇరుగు మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు



# మేడారం లో గ్రామదేవతలకు మొక్కులు...!!

- **మండెమెలిగే పండుగను పురస్కరించుకుని ప్రత్యేక పూజలు**
- **జాతర పూజలకు సిద్ధమైన పూజారులు**
- **బోడ్రాయి, పోతురాజు, మహాలక్ష్మి, పోశమ్మ దేవతలకు మంచినీటితో విగ్రహాల శుద్ధి**
- **పసుపు–కుంకుమతో ప్రత్యేక అలంకరణ నూతన వస్త్రాలు చీరలు, సారెలు సమర్పణ**
- **గ్రామ పెద్దలు, పూజారుల మొక్కులు**
- **"మా ఊరును సల్లంగా చూడమని" ప్రార్థనలు**
- **గ్రామస్తులకు వ్యాధులు రాకుండా ఏడాదంతా క్షేమంగా ఉండాలని పూజలు**
- **పూర్వకాలం నుంచి కొనసాగుతున్న గ్రామదేవతల పండుగ ఆనవాయితీ**

**మంగపేట_ఏటూర్ నాగారం క్రైమ్, జనవరి 21 (డీడీ9 వార్త):**

ప్రసిద్ధ సమ్మక్క-సారలమ్మ మహాజాతరను పురస్కరించుకుని మేడారంలో పూజారులు జాతర పూజలకు రంగం సిద్ధం చేశారు. ఈ క్రమంలో బుధవారం మండెమెలిగే (గద్దెల) శుద్ధి పండుగను అత్యంత ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. ఊరిలోని బోడ్రాయి, పోతురాజు, మహాలక్ష్మి, పోశమ్మ దేవతల విగ్రహాలను ముందుగా మంచినీటితో శుద్ధి చేసి, పసుపు -కుంకుమలతో అలంకరించారు. అనంతరం దేవతలకు నూతన వస్త్రాలు, చీరలు, సారెలు సమర్పించి మొక్కులు చెల్లించారు. గ్రామ పెద్దలు, పూజారులు భక్తిశ్రద్ధలతో పాల్గొని, గ్రామస్తులకు ఎలాంటి వ్యాధులు సోకకుండా, ఏడాది పొడవునా ఊరంతా సుఖశాంతులతో ఉండాలని ప్రార్థనలు చేశారు. మండెమెలిగే పండుగ రోజున గ్రామ దేవతల పండుగ నిర్వహించడం పూర్వకాలం నుంచీ కొనసాగుతున్న ఆనవాయితీగా గ్రామస్తులు తెలిపారు. మహాజాతర సమీపిస్తున్న నేపథ్యంలో మేడారం గ్రామమంతా పండుగ వాతావరణంతో కళకళలాడుతోంది. గ్రామదేవతలకు సమర్పించిన మొక్కలతో భక్తుల హృదయాలు భక్తిరసంతో నిండిపోయాయి. ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గారావు, పెద్దమనిషి బొక్కన్న చేలసత్యం, వసంతరావు స్వామి, ట్రస్ట్ బోర్డు చైర్పర్సన్ ఇర్పసునిత - సునీల్, ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ మహిపతి రచనారావు, మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ లచ్చుపటేల్ వట్టం సమ్మయ్య, బోజారావు, సిద్ధబోయిన అనిల్, పెద్దమనిషి సదానందం, జనార్ధన్, రాణారమేష్ తదితరులు పాల్గొన్నారు. యూత్ సభ్యులు, గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



